జాతీయ దినపత్రిక

Postal Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :74 పేజీలు 8 వెల : 5 గురువారం 04 డిసెంబర్ 2025



విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో

మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను



జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్

UM TV

Contact : 94401 40418, 63038 17489




## శ్రీశైలంలో శివస్వాములక ఉచిత దర్శనం

7వ తేదీ వరకు సాధారణ భక్తులకు స్పర్శ దర్శనాల రద్దు

# అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి



### మౌలిక సదుపాయాల కల్పనలో క్రియాశీలకంగా ఉండాలి

### గ్రామస్థాయి నుంచి అభివృద్ధి కమిటీల ఏర్పాటు

### జనసేన ముఖ్యనేతల సమావేశంలో పవన్ దిశానిర్దేశం

మంగళగిరి: జనసేన పార్టీ నాయకులు, శ్రేణులు తమ పంచాయతీల నుంచి పార్లమెంట్ నియోజకవర్గం వరకు అభివృద్ధిలో భాగం కావాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో పార్టీ ముఖ్యనేతలతో పవన్ సమావేశం నిర్వహించారు. అనంతరం సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ ప్రాంత అభివృద్ధిలో అక్కడ అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో క్రియాశీలకంగా వ్యవహరించేలా పార్టీ శ్రేణులను ముందుకు తీసుకువెళ్దామన్నారు. జనసేన పార్టీ కమిటీల నిర్మాణంలో భాగంగామన్నారు. గ్రామ స్థాయిలో అయిదుగురు సభ్యులతో కమిటీని నియమించాలని, వారు గ్రామాభివృద్ధిలో భాగమయ్యేలా చేద్దామని తెలిపారు. అదే విధంగా మండల, అసెంబ్లీ, లోక్ సభ నియోజకవర్గాల అభివృద్ధిపై ఆయా కమిటీలు దృష్టి కేంద్రీకరించేలా ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. రాష్ట్ర స్థాయి నుంచి క్షేత్ర స్థాయి వరకూ జనసేన పొందిన నామినేటెడ్ పదవుల వివరాలను పరిశీలించారు పవన్ కల్యాణ్. మిగిలిన పదవుల భర్తీపై పలు సూచనలు చేశారు. కూటమి ధర్మాన్ని అనుసరించి ముందుకు వెళ్లడంతోపాటు, పార్టీ కోసం చిత్తశుద్ధితో పని చేసినవారికి వివిధ దశల్లో గుర్తింపు, బాధ్యతలను అందించే దిశగా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. పార్టీ కమిటీల నియామకంపై పవన్ పలు సూచనలు ఇచ్చారు. పవన్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామ స్థాయి నుంచి నియోజక వర్గ స్థాయి వరకూ పార్టీ కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలకు అయిదుగురు చొప్పున సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేయాలి. ఆ సభ్యులు స్థానికంగా అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలి. ఇప్పటికే పైలెట్ ప్రాజెక్ట్ గా పిఠాపురంలో నియోజకవర్గ స్థాయిలో అయిదుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటైంది.. ఆ కమిటీ పని తీరును మదింపు చేసి రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, మండల, నియోజకవర్గ కమిటీలు రూపకల్పన చేయాలి. పార్టీ అంతర్గత వ్యవహారాలకు సంబంధించి నెలకొనే అంశాలను పరిష్కరించేందుకు ఉద్దేశించిన కాన్ ఫ్లిక్ట్ మేనేజ్మెంట్ విభాగాన్ని కేంద్ర కార్యాలయం నుంచే పర్యవేక్షించాలి. ఈ విభాగంలో 11 మంది వరకు సభ్యులను నియమించాలి. ఈ విభాగం ముందుకు వచ్చే అంశం ప్రాధాన్యం, తీవ్రతను బట్టి ముగ్గురు లేదా మొత్తం విభాగంలోని సభ్యులు చర్చించి పరిష్కరించాలని పార్టీ అధినేత పవన్ దిశానిర్దేశర చేశారు. ఇకపై ప్రతి కమిటీలో మహిళలకు స్థానం కల్పించాలని స్పష్టం చేశారు. అయిదుగురు సభ్యులు ఉండే కమిటీలో తప్పనిసరిగా ఒకరు, గరిష్టంగా ఇద్దరు వీర మహిళలు సభ్యులుగా ఉండాలి.. 11మంది సభ్యులు ఉండే కమిటీ ముగ్గురు వీర మహిళలకు స్థానం ఇస్తూ కమిటీలు ఉండాలని నిర్ణయించారు.

అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చాం.. అమలు చేస్తున్నాం. ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం. సూపర్ సిక్స్.. సూపర్ హిట్ అయ్యింది. గోదావరి జలాలను కృష్ణా నదికి కలిపాం. రాబోయే రోజుల్లో గోదావరిని వంశధారకు కలుపుతాం. పెన్నా వరకూ తీసుకెళ్తాం. విద్యుత్ ఛార్జీలను పెంచేది లేదని మరోసారి స్పష్టం చేస్తున్నా. ఛార్జీలను పెంచకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తాం అని అన్నారు.



# రైతు సమస్యలపైనే ప్రధాన దృష్టి

### రైతన్నకు అండగా ఉండడమే మా విధానం

### నీటి వనరులు పెంచేందుకు అనేక ప్రయత్నాలు

### గోదావరి జలాలను కృష్ణా నదికి కలిపి చూపాం

### విద్యుత్ ఛార్జీలు పెంచే ఆలోచన లేదు

### వైసిపి హయాంలో వ్యవసాయ రంగాన్ని భ్రష్టు పట్టించారు

### నల్లజర్లలో రైతన్నా మీకోసంలో సిఎం చంద్రబాబు

2లో..

కాకినాడ: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ ఆధారిత రాష్ట్రం కనుక రైతుల సమస్యలపై ప్రధానంగా దృష్టి సారిస్తున్నాం అని సిఎం చంద్రబాబు అన్నారు. రైతన్నకు అండగా ఉంటామనేది మా మొదటి నినాదం అన్నారు.. 2లో..



2లో..

## వివేకా హత్యపై సిబిఐ కోర్టులో సునీత కేసు

త్వరగా విచారణ జరపాలని వినతి



2లో..

## పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు దురదృష్కరం

### వెంటనే వాటిని వెనక్కి తీసుకోవాలి: వైఎస్ షర్మిల

అన్నదమ్ముల్లాంటి ఆంధ్ర-తెలంగాణ మధ్య మళ్లీ ప్రాంతీయ విద్వేషాలను నింపే ప్రయత్నం అంగీకారయోగ్యం కాదని ఆమె అన్నారు. సముద్రం నుంచి పైకివస్తున్న ఉప్పునీటి ప్రవాహం, ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టకపోవడం, దీర్ఘకాలిక శ్రద్ధ లేకపోవడం వల్ల లక్షల సంఖ్యలో కొబ్బరి చెట్లు ఎండిపోతున్నాయని ఆమె ఆరోపించారు

# ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి చూపాలి

### అన్నదాతలకు హోంమంత్రి అనిత సూచన



అనకాపల్లి: రైతుల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని హోంమంత్రి అనిత అన్నారు. రైతుల సంక్షేమం లక్ష్యంగా చంద్రబాబు అనేక కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నారని అన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవడంతో పాటు, రైతులు ప్రకృతి వ్యవసాయానికి మళ్లాలని అన్నారు. అనకాపల్లి జిల్లా ఎస్. రాయవరం మండలం గుడివాడ గ్రామంలో 'రైతన్నా మీ కోసం' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. స్థానిక రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని హోంమంత్రి ప్రారంభించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయంపై రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ.. ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి చూపాలని అన్నదాతలకు సూచించారు. రైతుల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా పాయకరావుపేట నియోజవర్గంలో సుమారు 30 వేల మంది రైతులకు రూ. 25 కోట్ల మేర సాయం అందించినట్లు చెప్పారు. తుపానులో నష్టపోయిన ప్రతి రైతును ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.

# అమరావతిలో పచ్చదానికి పెద్దపీట

### మీడియా సమావేశంలో మంత్రి నారాయణ



అమరావతి: రాజధాని అమరావతిలో 30 శాతం గ్రీనరీకి అధిక ప్రాధాన్యమిస్తున్నామని ఏపీ మంత్రి నారాయణ తెలిపారు. పచ్చదనంతో కూడిన రాజధాని నిర్మాణం మా లక్ష్యం అన్నారు. అందుకే గ్రీన్ బెల్ట్‌కు అధికంగా ప్రాధాన్యం కల్పిస్తున్నామిన చెప్పారు. 133.3 కి.మీ పరిధిలో ప్లాంటేషన్ ప్రణాళిక రూపొందించినట్లు ఆయన వివరించారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. రాజధాని పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పార్కుల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నాం. శాఖమూరు, కృష్ణాయపాలెం, నీరుకొండలో గ్రీన్ అండ్ బ్లూ కాన్సెప్ట్‌కు ప్రణాళిక రూపొందించాం. జనవరి నెలాఖరు నాటికి టెండర్ల ప్రక్రియ పూర్తిచేస్తాం. సీజన్‌లో వచ్చే ఫ్లవర్స్ ప్రకారం బ్యూటిఫికేషన్ ఉంటుంది. 22 రోడ్లలో రెండువైపులా బఫర్ జోన్‌లో గ్రీనరీ అభివృద్ధి జరుగుతుంది. రాజధాని రైతుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం. 29 గ్రామాల పరిధిలో భూసమీకరణకు రైతులకు ఇవాళ్టికీ విజ్ఞప్తి చేస్తున్నాం. రైతులు ముందుకు రాకుంటే భూసేకరణకు వెళ్తాం. సీఆర్డీఏ కార్యాలయంలోనే రైతుల కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేస్తాం అని నారాయణ తెలిపారు.

# ఓయూలో విద్యార్థులకు పాడైన అన్నం


### విద్యార్థుల అందోళన కనువిప్ప కావాలి

### సిఎం రేవంత్‌పై హరీష్ రావు విమర్శలు



హైదరాబాద్:మింగ మెతుకు లేదు.. మీసాలకు సంపంగి నూనె అన్నట్లుగా రేవంత్ పాలన తీరు ఉందని సిద్దిపేట ఎమ్మెల్యే,బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. ఓయూ లా కాలేజీ మెస్‌లో పాడైపోయిన అన్నం పెడుతున్నారని విద్యార్థులు రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేయడం కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థ దుస్థితికి అద్దం పడుతోందని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి వేయి కోట్లు ఇస్తానని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి గారు.. కనీసం విద్యార్థులకు ఒక పూట మంచి భోజనం పెట్టలేక పోవడం సిగ్గుచేటు అని హరీశ్‌రావు విమర్శించారు. ప్రభుత్వ బడుల్లో మధ్యాహ్న భోజనంలో గొడ్డుకారం, గురుకులాల్లో పురుగుల అన్నం, ఇప్పుడు యూనివర్సిటీల్లో పాడైపోయిన భోజనం.. ఇదేనా కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో సాధించిన ఘనత అని నిలదీశారు. అడుగడుగునా యూనివర్సిటీ పర్యవేక్షణలో ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్నదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రిగా పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. రేవంత్ రెడ్డి గారూ.. మీ చేతగానితనంతో విద్యార్థుల భవిష్యత్తును, ఆరోగ్యాన్ని ఆగం చేయకండి అని హరీశ్‌రావు హితవుపలికారు. ఇప్పటికైనా ప్రగల్భాలు మాని.. విద్యార్థులకు కడుపునిండా మంచి భోజనం పెట్టండని సూచించారు.

# ఆర్టీసీలో దివ్యాంగులకు ఉచిత ప్రయాణం



### అన్ని కమిటీల్లో దివ్యాంగులకు ఒకరికి అవకాశం

### దివ్యాంగుల పెన్షన్ 6వేలకు పెంచిన ఘనత మాదే

### రాష్ట్ర స్థాయిలో అమరావతిలో 'దివ్యాంగ్ భవన్' ఏర్పాటు

### ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడిం

విజయవాడ: ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో ఇకపై దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా కూటమి ప్రభుత్వం తరఫున సీఎం.. 7 వరాలు ప్రకటించారు. స్థానిక సంస్థలు, కార్పొరేషన్లు, పబ్లిక్ సెక్టార్ ఎంటర్ ప్రైజెస్‌లో కనీసం ఒక దివ్యాంగ ప్రతినిధిని నామినేట్ చేస్తామని తెలిపారు. ఆర్థిక సబ్సిడీ పథకాన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు అందించినట్టుగానే దివ్యాంగులకు మళ్లీ ప్రారంభిస్తామని అన్నారు. శాప్ ద్వారా అన్ని క్రీడా కార్యక్రమాలు, టాలెంట్ డెవలప్‌మెంట్ స్కీములు దివ్యాంగులకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపడతామన్నారు. దేశంలో ఎక్కడా కూడా పింఛన్లకు రూ.6 వేలు ఇచ్చే ప్రభుత్వం లేదని.. ఒక్క ఏపీలో మాత్రమే ఉందని చంద్రబాబు నాయుడు అన్నారు. రూ.3 వేల పింఛన్‌ను రూ.6వేలకు పెంచామని గుర్తుచేశారు. 63లక్షల 50వేల మందికి ప్రతి నెలా ఒకటో తేదీనే ఇళ్లకు వెళ్లి పెన్షన్ ఇస్తున్నామని వివరించారు. దివ్యాంగులపై తమ ప్రభుత్వానికి ఉన్న కమిట్‌మెంట్ ఇదని పేర్కొన్నారు. విభిన్న ప్రతిభావంతులు కాబట్టే... అనేక రంగాల్లో రాణిస్తున్నారని చెప్పుకొచ్చారు.బహుళ అంతస్తులు కలిగిన ప్రభుత్వ హౌసింగ్ ప్రాజెక్టుల్లో దివ్యాంగులకు గ్రౌండ్ ఫ్లోర్ కేటాయిస్తామని వెల్లడించారు. బాపట్లలో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కాలేజీతో పాటు వినికిడి లోపం ఉన్న విద్యార్థుల కోసం ప్రత్యేక డిగ్రీ కాలేజీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీలు, హాస్టల్స్‌లో చదివే దివ్యాంగ విద్యార్థులకు అదే చోట సామాజిక భద్రతా పెన్షన్ పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర స్థాయిలో అమరావతిలో 'దివ్యాంగ్ భవన్' ఏర్పాటు చేస్తామన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం నిర్వహించారు.

'ఏడాదికి రూ.6వేలకోట్లు పెన్షన్ రూపంలో అందిస్తున్నాం. బ్యాక్ లాగ్ పోస్టులకు స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ పొడిగిస్తున్నాం.ఎన్ని అడ్డంకులు ఉన్నా వైకల్యం అడ్డుకాదని ఇక్కడ ఉన్న కొంతమంది నిరూపించారు. అలాంటి ఆదర్శవంతులను అభినందించాలి. ఆశీర్వదించాలి. దృష్టి లోపం ఉన్నా కరుణా కుమారి పట్టుదలతో రాణించి అవార్డు సాధించారు. అంతర్జాతీయ ప్రపంచ కప్ క్రికెట్ 42 పరుగులు సాధించి భారత్‌కు కప్ అందించింది. ఆమె ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్‌లో చదివి ఈ స్థాయికి చేరిందంటే నేను గర్విస్తున్నా.

ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని స్ఫూర్తి పొందాలి. అజయ్ కుమార్ రెడ్డి అర్జున అవార్డు సాధించడం గొప్ప విషయం. కర్ణాటక తరఫున ఆడిన దీపిక మన రాష్ట్రంలో పుట్టారు.

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం


# భారత స్వాతంత్ర్య సమరయోధుడు

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**




భారతదేశ మొదటి రాష్ట్రపతి భారతరత్న డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్ గారి జయంతిని పురస్కరించుకొని అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ టౌన్ లోని పాంపల్లి రోడ్డు వైపు ఉన్న ఇండియన్ గ్లోబల్ హైస్కూల్ లో కరస్పాండెంట్ వై దస్తగిరి భాష వి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థులు డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్ గారి చిత్రపటానికి పూలమాల అర్పించి భారత్ మాతాకీ జై బాబు రాజేంద్రప్రసాద్ జి కి జై వందేమాతరం జయహొ భారత్ అంటూ నినాదాలతో జాతీయ జెండాలతో దేశభక్తిలో స్ఫూర్తిగా నిలిచారు ఈ సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ బాషా మాట్లాడుతూ దేశంలో అత్యున్నత పదవి పొందిన తొలి వ్యక్తి మన దేశ రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ గారు తన అధికారాన్ని సామాన్యుని సంక్షేమం కోసం విద్యార్థుల విద్య కోసం విదేశీ విధానంలో దౌత్య సంబంధాల కోసం ఎనలేని కృషిచేసిన మహోన్నత వ్యక్తి ఒక ఉపాధ్యాయునిగా, న్యాయవాదిగా, మంచి రచయితగా, గొప్ప స్వతంత్ర సమరయోధుడిగా, గొప్ప వక్తగా, రాష్ట్రపతిగా భారతీయుల గుండెలలో చిరస్మయుడుగా నిలిచిపోయి ప్రజల చేత ముద్దుగా బాబుగా పులపించుకున్న దేశ రత్న బాబు రాజేంద్ర ప్రసాద్ గారు వారు భారత రాజ్యాంగ పరిషత్తుకు అధ్యక్షుడిగా ఎనలేని కృషి చేశారు 1950 సంవత్సరం భారతదేశము గణతంత్ర రాజ్యాంగ అవతరించిన తర్వాత రాజ్యాంగ పరిషత్తు ద్వారా మొదటి రాష్ట్రపతిగా ఎన్నుకోబడ్డా మహోన్నత వ్యక్తి రెండుసార్లు రాష్ట్రపతిగా ఎన్నుకోబడ్డ బాబు రాజేంద్రప్రసాద్ జీవిత చరిత్ర విద్యార్థులకు ఆదర్శం వారు గాంధీజీ సిద్ధాంతాలకు ఆకర్షితులై సహాయ నిరాకరణ ఉద్యమం ఉప్పు సత్యాగ్రహం క్విట్ ఇండియా ఉద్యమం

లో పాల్గొని జైలు శిక్ష అనుభవించిన గొప్ప స్వాతంత్ర సమరయోధుడు బ్రిటిష్ వారి పరిపాలనలో బీహార్లో భూకంపం వచ్చినప్పుడు జైలు నుండి విడుదలై 38 లక్షలు ప్రజల నుండి విరాళాలు సేకరించి నిరాశ్రయులకు సహాయం చేసిన సేవాస్ఫూర్తి మహోన్నతమైనది

# వ్యవసాయాన్ని లాభసాటి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**




ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయాన్ని లాభసాటి చేయడమే ప్రభుత్వ ముఖ్య లక్ష్మమని తుగ్గలి మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలియజేశారు. బుధవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలిలోని స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయం నందు రైతుల సమక్షంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రైతన్న మీకోసం ముగింపు కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారులు నిర్వహించారు. మండల వ్యాప్తంగా అన్ని రైతు సేవా కేంద్రాల యందు రెండు రోజులపాటు ని ం ్ వ ఏ ి ా న ్ ు న ు ట ు ఆయనతెలియజేశారు. ఈ రెండు రోజులపాటు జరిగే ముగింపు కార్యక్రమంలో గ్రామంలో గల రైతులు, మహిళలు, గ్రామ పెద్దలు,నాయకుల సమక్షంలో సమావేశాన్ని నిర్వహించి గ్రామాల అభివృద్ధి కొరకు ప్రణాళికను రూపొందించుకొని,వ్యవసాయాన్ని ప్రతి ఒక్క రైతుకు లాభసాటిగా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయన తెలియజేశారు. రెండు రోజుల అనంతరం అన్ని గ్రామాల యందు ప్రణాళికల ద్వారా మండలం యొక్క కార్యాచరణను తయారుచేసి జిల్లా స్థాయికి పంపడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యాచరణ రూపొందించే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర,మాజీ వైస్ ఎంపీపీ భాస్కర్, ఏఈవోలు సరస్వతి,లక్ష్మీనారాయణ, విఏఏ సూర్యప్రకాశ్ రెడ్డి,ఎంపీఈవో లు స్రవంతి,చైతన్యశ్రీ,తుగ్గలి మరియు మామిళ్ళకుంట గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలి

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఉదయం న్యూస్**



డిసెంబర్ 3: వాహనదారులు తప్పనిసరిగా సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని ఏ ఎం వి ఐ రజనీ దేవి పేర్కొన్నారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో బుధవారం రోజు ఇల్లంతకుంట మండలంలో వాహనాల తనిఖీలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించాలని సూచించారు అగ్రికల్చర్ పేరుతో ఉన్న ట్రాక్టర్లను రవాణాకు వినియోగించరాదన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారము వాహనాల నంబర్ ప్లేట్లు కల్గిఉండాలి. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను తరలించవద్దని సూచించారు. సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. తనిఖీలలో 10 వాహనాలను పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు

# బుద్దారం చెక్‌పోస్ట్‌పై ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.సునిత రెడ్డి, ఐ పీఎస్


**ఉదయం న్యూస్ వనపర్తి**



చట్టవిరుద్ధ రవాణాపై ఎప్పటికప్పుడు పోలీసు కట్టడి గ్రామపంచాయతి ఎన్నికల నేపథ్యం%-%అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సిబ్బందికి స్పష్టమైన దిశానిర్దేశం. గ్రామపంచాయతి ఎన్నికల సందర్భంగా నిబంధనల అమలులో ఏ మాత్రం రాజీ లేకుండా, అక్రమ నగదు-మద్యం రవాణాను పూర్తిగా అరికట్టే దిశగా చెక్‌పోస్టులు కఠిన నిఘా కేంద్రాలుగా పనిచేయాలని జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి ఐపీఎస్.స్పష్టం చేశారు.గ్రామపంచాయతి ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని గోపాలపేట్ పోలీ స్టేషన్ పరిధిలోని బుద్దారం చెక్‌పోస్ట్‌ను జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి ఐపీఎస్ ఆకస్మికంగా పరిశీలించారు.
చెక్‌పోస్ట్ వద్ద నిర్వహిస్తున్న వాహన తనిఖీలను ప్రత్యక్షంగా పరిశీలించారు.
సిబ్బంది నిర్వహిస్తున్న రిజిస్టర్ నమోదులను పరిశీలించి పలు సూచనలు చేశారు.
వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి ఎన్నికల ప్రభావానికి దారి తీసే అక్రమ నగదు, మద్యం, విలువైన వస్తువుల రవాణాను అరికట్టాలని ఆదేశించారు.ఎస్పీ సిబ్బందితో మాట్లాడుతూ...ఎన్నికల సమయంలో ప్రజాస్వామ్య ప్రక్రియలో ఎలాంటి అక్రమ కార్యకలాపాలు చోటుచేసుకోకుండా కఠినంగా పర్యవేక్షించడం మన బాధ్యత" అని పేర్కొన్నారుఓటర్లను ప్రలోభపెట్టే చర్యలు గమనించినప్పుడు వెంటనే పోలీసులుకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడిన వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడటం పోలీసుల కర్తవ్యమైత అక్రమ డబ్బు, మద్యం ప్రలోభాలను నిరోధించడం ప్రజల భాగస్వామ్యం. అందరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ అన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం నేడు చీఫ్ విప్ జీవీ ప్రజాదర్బార్

**వినుకొండ, ఉదయం న్యూస్, డిసెంబర్ 03 :**



వినుకొండ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికై గురువారం ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయ%శీ% లో 'ప్రజాదర్బార్' నిర్వహిస్తున్నట్లు కార్యాలయ వర్గాలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపాయి. ప్రజా దర్బార్ కు ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ముఖ్య అతిధులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 09.00 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని వెల్లడించారు. ఈ సందర్భంగా సమస్యలు ఉన్నవారు నేరుగా చీఫ్ విప్ జీవీని కలసి సమస్యలు వివరించవచ్చని ఆయన కార్యాలయం ప్రతినిధులు సూచించారు. వినుకొండ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని 5 మండలాల నుంచి ప్రజలు ప్రజాదర్బార్ కు తరలివచ్చి ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరి వద్ద విజ్ఞాపన పత్రాలు చీఫ్ విప్ జీవి స్వయంగా స్వీకరించి సాధ్యమైనంత మేరకు తక్షణమే పరిష్కారాలు చూపిస్తారని పేర్కొన్నారు. మిగిలిన వాటికి వినతుల ద్వారా వచ్చే సమస్యలు ఇక్కడి నుంచే విభాగాల వారీగా విభజించి సంబంధిత శాఖలకు పంపి పరిష్కారానికి కృషి చేస్తారన్నారు.

# బద్వేల్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం



**బద్వేలు ఉదయం ప్రతినిధి**

బద్వేలు ఆర్.ఆర్ కన్వెన్షన్ సెంటర్ లో వ్యవసాయ మార్కెట్ కమిటీ బుధవారం ప్రమాణస్వీకార మహోత్సవం..మార్కెట్ కమిటీ చైర్మన్ , వైస్ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన సుప్రజ , రవీంద్ర...భారీగా పాల్గొన్న కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు...కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ , రితీష్ రెడ్డి...

# ' రైతన్నా మీకోసం " సమావేశంలో పాల్గొన్న:



**ఉదయం న్యూస్ శిరివెళ్ల**

మాజీ జడ్పీటీసీ యామ గుర్రప్ప:శిరివెళ్ళ : మండలంలో రైతన్నా మీకోసం వారోత్సవాలు పూర్తయినందుకు మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయాధికారి కార్యాలయంలో రైతులతో నిర్వహించిన సమావేశానికి వ్యవసాయ అధికారులు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు , మాజీ జెడ్పిటిసి యామ గుర్రప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా యామ గుర్రప్ప మాట్లాడుతూ%ౌ% రబీ సీజన్‌లో లాభదాయక పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. రైతులకు సకాలంలో సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే నాణ్యత గల ఎరువులు , విత్తనాలు రైతులకు అందుబాటులో ఉండేలా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులను కోరారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు , వ్యవసాయ శాఖ అధికారులు , రైతులు , గ్రామస్తులు పాల్గొన్నారు.

# బి.ఆర్.ఎస్ పార్టీ నుండి నలుగురు సర్పంచులు ఏకగ్రీవం

**ఉదయం న్యూస్ వనపర్తి.**



గత అభివృద్ధినీ ఆదరించిన ప్రజలకు అండగా నిలబడతా..ప్రతిపక్ష పార్టీగా నాలుగు సర్పంచు స్థానాలు సాధించడం ప్రజల ఆశీర్వాదం...ఇది శుభ పరిణామం.

సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి.మొదటి దశ గ్రామ పంచాయితీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున మేము బలపరిచిన అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు అని మాజీ మంత్రిసింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.మా పార్టీకి అండగా నిలిచిన ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఓటమి గెలుపులతో సంబంధం లేకుండా ప్రజల మధ్య ఉంటూ నిరంతరం ప్రజల సమస్యల పట్ల స్పందించామని ప్రజలు బి.ఆర్.ఎస్ పార్టీయే మాకు అండ అని నమ్మి నలుగురు సర్పంచులను ఏకగ్రీవం చేశారనిఇదే ఉత్సాహముతో పార్టీ శ్రేణులు కష్టపడి పని చేసి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి మరియు గత ప్రభుత్వ పథకాలను ప్రజలకు గుర్తు చేసి ప్రజల అభిమానాన్ని సంపాదించి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ దుందుభి మోగించాలని పిలుపునిచ్చారు.మొదటి దశలో బీఆర్ఎస్ పార్టీకి ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్‌లు కొడవత్ శాంతి (భర్త: కొడవత్ కృష్ణ నాయక్)(గ్రామం: కర్నె తండా, మండలం: ఘన్పూర్)రెండోసారి ఏకగ్రీవ విజయంకేతావత్ చంద్రమ్మ (భర్త: ముదావత్ పండు)
(గ్రామం: కోతులకుంట తండా, మండలం: ఘన్పూర్ముదావత్ కవిత (భర్త: ముదావత్ శంకర్)(గ్రామం: అముదాలకుంట తండా, మండలం: గోపాలపేట
బంగారయ్య

# రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు ప్రధానమంత్రి కి ఆహ్వాన పత్రిక అందజేసిన తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



.తెలంగాణ ప్రభుత్వం డిసెంబర్ 8, 9 తేదీల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో పాల్గొనాల్సిందిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ఆహ్వానించారు.

ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో కలిసి ఢిల్లీ పార్లమెంట్ భవన్ ప్రధానమంత్రి కార్యాలయంలో మోదీ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించి ప్రత్యేకంగా ముద్రించిన ఆహ్వాన పత్రికను అందజేశారు. కేంద్ర ప్రభుత్వ నిర్దేశిత వికసిత్ భారత్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా, తనవంతుగా తెలంగాణ దేశ ఆర్థిక ప్రగతిలో తోడ్పాటును అందించాలన్న సంకల్పంతో తెలంగాణ రైజింగ్ 2047 దార్శనిక పత్రం రూపొందించినట్టు ముఖ్యమంత్రి వివరించారు. వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకోవడంలో 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదగాలని సమగ్రమైన ప్రణాళికలతో రోడ్ మ్యాప్‌ను రూపొందించినట్టు చెప్పారు.
వివిధ రంగాల్లో నిష్ణాతులు, నిపుణులు, నీతి ఆయోగ్ సలహా సూచనలను క్రోడీకరించి మేధోమథనం అనంతరం విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించినట్టు చెప్పారు.
తెలంగాణ రైజింగ్ లక్ష్యాలకు అనుగుణంగా ఫలితాలు సాధించడంలో, అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం తగిన సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రధానమంత్రి ని కోరారు. హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ విస్తరణకు అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని కోరారు. మొత్తం 162.5 కిలోమీటర్ల పొడవునా విస్తరించే ప్రతిపాదనలను ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సమర్పించిందని, రూ.43,848 వేల కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టును కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్గా చేపట్టేందుకు ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగానికి కేబినేట్ ఆమోదంతో పాటు ఆర్థిక పరమైన అనుమతులు, అలాగే దక్షిణ భాగం నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని కోరారు.
రీజనల్ రింగ్ రోడ్డు వెంట ప్రతిపాదనల్లో ఉన్న రీజనల్ రింగ్ రైలు ప్రాజెక్టును వీలైనంత తొందరగా చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నుంచి అమరావతి మీదుగా మచిలీపట్నం పోర్ట్ వరకు 12 లేన్ల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే, హైదరాబాద్ నుంచి బెంగుళూరు హై స్పీడ్ కారిడార్‌ను అభివృద్ధి చేసేందుకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణం చేపట్టేలా కేంద్రం ప్రత్యేక చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి నిరంతరాయంగా రవాణా సదుపాయం ఉండేలా టైగర్ రిజర్వ్ మీదుగా మన్ననూర్ నుంచి శ్రీశైలం వరకు నాలుగు వరుసల ఎలివేటేడ్ కారిడార్ నిర్మాణ ప్రతిపాదనలను ఆమోదించాలని కోరుతూ వినతిపత్రం అందించారు.

# కన్నుల పండువ గా జ్వాల తోరణం

**ఉదయం ప్రతినిధి శ్రీకాళహస్తి డిసెంబర్ 3**



శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తిశ్రద్ధలతో కన్నుల పండువ గా జ్వాల తోరణం కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతి ఏడాది ఆలయంలో చొక్కాణి ఉత్సవాన్ని నిర్వహించటం ఆనవాయితి ఈ నేపథ్యంలో ప్రతి ఏడాది చొక్కాణి ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. తమిళనాడు సరిహద్దుల్లో ఉన్న శ్రీ కాళహస్తీశ్వరాలయం. కొన్ని తమిళ సంప్రదాయాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. తిరుణ్ణవమలై లో పౌర్ణమి సందర్భంగా అగ్నితో అభిషేకించటం ఆనవాయితీ ఈ ఆనవాయితీ శ్రీకాళహస్తీశ్వరాలయంలో కూడా తరాల నుంచి నిర్వహిస్తున్నారు ఈ ఉత్సవాన్ని. ఈ ఉత్సవాన్ని తిలకించడానికి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. తమిళ కార్తీక మాసంలో కైలాసనాథుడు జ్వాల తోరణం గా కన్పిస్తాడన్న అంశానికి నిదర్శనంగా చొక్కాణి ఉత్సవాన్ని నిర్వహించారు. అయితే ఈ కాలిన కట్టెల కోసం భక్తులు ఎగబడ్డారు. ఈ కాలిన కట్టెలు ఇంటి లో పెట్టుకుంటే ఎలాంటి భయాలు దరి చేవన్న నమ్మకం భక్తులో చోటు చేసుకుంది దీంతో భక్తులు కాలుతున్న తాటాకులకు తీసుకెళ్లడానికి పోటీ పడడంతో ఆలయ సెక్యూరిటీ భద్రతను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఓ బాపి రెడ్డి, ఆలయ చైర్మన్ కొట్టె సాయి, కోలా ఆనంద్ కుమార్, సతీమణి విశాలాక్షి వేద పండితులు పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు

# మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ బి.యన్ నాగరాజును. పరామర్శించిన మాజీ ఎంపీ బుట్టా రేణుక

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్**



ఎమ్మిగనూరు పట్టణం రెండో వార్డ్‌లో నివసిస్తున్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ బి.యన్ నాగరాజు గారిని, ఆయన అనారోగ్యంపై పరామర్శించేందుకు కర్నూలు మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక గారు, సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ గారు మరియు నాయకులు కె.ఆర్. రామకోటేశ్వర్ రెడ్డి గారు సందర్శించారు.ప్రస్తుతం నాగరాజు గారు చికిత్స పొందుతూ విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని రేణుకమ్మ గారు ఆకాంక్షించారు.నాగరాజు గారు పార్టీ కోసం చేసిన కృషిని గుర్తుచేసుకుంటూ, పూర్తిస్థాయి ఆరోగ్యంతో త్వరలోనే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని, ఎమ్మిగనూరు పట్టణ అభివృద్ధికి తన సేవ కొనసాగించాలని ఆమె సూచించారు. పార్టీ తరపున అన్ని విధాలుగా అండగా నిలుస్తామని రేణుకమ్మ గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహ్మద్,పట్టణ అధ్యక్షులు కామర్ది నాగేశప్ప, జిల్లా చేనేత అధ్యక్షులు ఎంకే శివకుమార్, జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు మధుబాబు, 2వ వార్డ్ కౌన్సిలర్ గడిగే అంపమ్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డం అంజి, కరే రాము, పట్టణ కార్యదర్శులు గుర్వ మాభాషా, జెరుబండి రగువీర, 2వ వార్డు ఇంచార్జ్ చంద్ర, 3వ వార్డు ఇంచార్జ్ చేనేత మల్లీ, 31వ వార్డు ఇంచార్జ్ పాల శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మిగనూరు మండల యువజన విభాగ అధ్యక్షులు బసిరెడ్డి, బి.ఎన్. నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటులో విపక్షం రచ్చ రాజకీయం !

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఊహించినట్లుగానే వాయిదాలతో మొదలయ్యాయి గతానికి భిన్నాంగా సమావేశాలు ప్రారంభం కాలేదు. గతంలోనూ ఇలాగే వాయిదాల మీద వాయిదాలు పడుతూ..మధ్యమధ్యలో ప్రభుత్వం తనకు కావాల్సిన ఎజెండాను పూర్తి కానిచ్చుకుని, నిరవధికంగా వాయిదా వేస్తూ వస్తోంది. ఇదే తంతు గత కొన్నేళ్లుగా చూస్తున్నాం. గొడవ చేయడం, తాము పట్టిన అంశంపైనే చర్చించాలని విపక్షం పట్టుబట్టడం..ప్రభుత్వం ససేమిరా అనడం..వాయిదా పడడం కూడా గత సమావేశాల్లో చూశాం. ఇప్పుడు కూడా అందుకు భిన్నంగా ఏమీ జరగడం లేదు. విపక్షాలు ఇదే పెద్ద విజయంగా భావిస్తున్నాయి. కోరుకున్న అంశంపై ఎలా చర్చించాలో తెలియని వారంతా పార్లమెంటులో ఎంపిలుగా ఉన్నారు. ఏ రూల్ కింద కోరితే చర్చకు వస్తుందో అందరికీ తెలుసు. కానీ రూల్ బ్రేక్ చేసి, పట్టుబట్టి చర్చించాలని కోరుకోవడం దుర్మార్గం. పార్లమెంటులో ప్రజల సమస్యలపై చర్చించడం ద్వారా ప్రతిపక్షం ప్రధాన బాధ్యతను తీసుకోవాలి. కానీ గత దశాబ్దకాలంగా అలాంటి సంప్రదాయం తుంగలో తొక్కారు. గొడవ చేయడం విపక్షం వంతయితే..వాయిదా వేయడం ప్రభుత్వం విధానంగా మారింది. ఈ క్రమంలో సోమవారం ప్రారంభమైప పార్లమెంట్ శీతాకాల సమావేశాలు తొలిరోజే వాయిదాతో మొదలయ్యాయి. పార్లమెంటు కార్యకలాపాలను శాంతియుతంగా ముందుకు తీసుకెళ్లకుండా మొండిగా వ్యవహరించడంలో ఇరుపక్షాలు తమవంతు పాత్రను సమర్థంగా నిర్వహించాయి. ఎన్నికల కమిషన్ చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ పక్రియపై అత్యవసర చర్చ జరపాలని, ప్రతిపక్షాలు డిమాండ్ చేయడం, దానిని తిరస్కరించడం ద్వారా విలువైన పార్లమెంట్ సమయం తొలిరోజు, మలిరోజు ఢిల్లీ కాలుష్యంలో



కలిసి పోయాయి. సర్ ద్వారా నకిలీ, చనిపోయిన వారి ఓట్లను తొలగిస్తే విపక్షాలకు అభ్యంతరం ఎందుకన్నది మొదట చర్చించాలి. దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన వారు ఇక్కడ ఓటు ఎలా పొందారన్నది రెండో ప్రశ్న. ఈ రెండింటికీ విపక్షాల వద్ద సమాధానం లేదు. ఒక రాజ్యంగా సంస్థ ఎన్నికల సంఘం చేపట్టిన ప్రక్రియను అడ్డుకోవడం రాజ్యాంగాన్ని వ్యతిరేకించడమే అవుతుంది. రాజ్యాంగ బుక్‌ను పట్టుకుని ఊరేగుతున్న రాహుల్, ఆయన అనుచరగణానికి ఇది కూడా తెలియకపోవడం మూర్ఖత్వంగానే చూడాలి. రాజ్యాంగ ప్రసాదించిన హక్కుల గురించి మాట్లాడుతున్న రాహుల్ పరివారం దీనిని ఎందుకు వ్యతిరేకిస్తున్నారో చెప్పాలి. రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘాన్ని తక్కువ చేసి మాట్లాడడం, వారు చేసే ప్రక్రియలను అడ్డుకోవడం రాజ్యాంగ రక్షణ అవుతుందా అన్నది రాహుల్ చెప్పాలి. ఓట్ల తొలగింపు ప్రక్రియలో ఎవరి ఓటయినా గల్లంతయితే నిలదీయా లి. ఇప్పటికే సుప్రీం గడప దొక్కిన రాహుల్ ఒక్క ఓటుపైనా అఫిడవిట్ దాఖలు చేసి ఆధారాలు చూపలేక పోయారు. బీహార్‌లో ఓటమి అన్నది రాహుల్ స్వయంకృతం తప్ప మరోటి కాదు. ఇవన్నీ కూడా తెలిసి చేస్తున్నవే తప్ప మరోటి కాదు. ఇందులో ప్రజలపై వారికి ఎలాంటి ప్రేమా లేదు. కేవలం అధికార దాహంతో చేస్తున్నవే. అలా కానట్లయితే పార్టమెంటులో చర్చకు నోటీస్ ఇచ్చి, తగిన సమయంలో చర్చించవచ్చు. కానీ అలా చేయడం లేదంటే..రచ్చ చేయడం వారి లక్ష్యంగా కనిపిస్తోంది. ఇటీవల చనిపోయిన వారి ఆధార్ నంబర్లు దాదాపు 2కోట్లను ఉడాయ్ రద్దు చేసింది. అంటే అది తప్పుచేసినట్లుగా భావించాలా? చనిపోయిన వారి ఓట్లు, ఊరుమారిన వారి ఓట్లు, అక్రమంగా దేశంలో ఓటర్లుగా నమోదైన విదేశీయుల ఓట్లను అలాగే ఉంచుమంటారా అన్నది రాహుల చెప్పాలి. నిజానికి అధికారంలోకి రావడమే లక్ష్యంగా రాహుల్ చేస్తున్న యాగీలో భాగమే ఈ ఓటు రచ్చ. ప్రజలు ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలను పక్కన పెట్టి తొలిరోజే పార్లమెంటరీ సాంప్రదాయాలను ప్రతిపక్షాలు తుంగలో తొక్కాయి. ఫలితంగా లోక్‌సభ వరుసగా రెండ్రోజులు పూర్తిగా స్తంభించిపోయింది. రాజ్యసభలో ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. ఇది ఇలాగే కొనసాగుతుంది తప్ప కొత్తగా వీరినుంచి ఆశించడానికి ఏమీ ఉండదు. ఎందుకంటే..ఎస్ఐఆర్‌పై పార్లమెంటు దద్దరిల్లింది. ప్రతిపక్షాల ఆందోళనతో లోక్‌సభలో వాయిదాల పర్వం నడిచింది. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీసాం..అని చెప్పుకోవడానికి తప్ప మరోటి కాదు. అందుకే తొలిరోజే.. ఎస్ఐఆర్‌పై చర్చించాలని పట్టుపడుతూ ప్రతిపక్ష సభ్యులు సభా వేదిక వద్దకు దూసుకెళ్లారు. ఇలా వారు అధికారంలో ఉన్నప్పుడు బిజెపి కూడా చేసిన తతంగమే. ఇది కూడా తమ పోరాటంగా వారు భావిస్తున్నారు. పార్లమెంటు ను స్తంభింప చేయడం అన్నది ఓ విజయంగా భావిస్తున్నారు. సర్‌పై ఎలాగూ ప్రభుత్వం వెంటనే చర్చకు అనుమతించదు. ఎందుకంటే వాయిదా తీర్మానం అన్నది కొంపలు మునిగే సమయంలో మాత్రమే అనుమతిస్తారు. అందుకే విపక్షాలు ఇచ్చిన తీరర్మానాన్ని స్పీకర్ ఓంబిర్లా తిరస్కరించడంతో వేదిక వద్దనే ప్రతిపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ఎస్ఐఆర్ ను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయొద్దంటూ నినదించారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. ప్రతిపక్ష సభ్యుల ఆందోళనలపై స్పీకర్ ఓం బిర్లా స్పందిస్తూ అన్ని అంశాలపై చర్చకు సిద్ధమే నని స్పష్టం చేశారు. ప్రజలు మిమ్మల్ని పార్లమెంట్‌కు పంపింది. నినాదాలు, ఆందోళనలు చేయడానికి కాదని స్పష్టం చేశారు.. ఇలా రెండోరోజూ ఇదే సీన్ రిపీట్ అయ్యింది. గతంలో ఆదానీ విసయంలో కూడా ఇలాగే చేశారు. పార్లమెంట్‌ను స్తంభింప చేయడం విజయమనుకుంటే ప్రజలకు జవాబు చెప్పాలి. పార్లమెంట్ అన్నది ప్రజల సొత్తు. కవలం 20,30 మంది ఎంపిలది కాదని గుర్తించాలి. ప్రతిపక్షాలు ఎస్ఐఆర్ అంశంపై అత్యవసర చర్చకు డిమాండ్ చేశాయి. ప్రతిపక్షాల డిమాండ్‌ను పరిశీలిస్తున్నామని, అత్యవసర చర్చ సాధ్యం కాదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు చెప్పారు. అయినా ఆందోళన చేస్తున్నారంటే రాజకీయం తప్ప మరోటి కాదు. ఇలాంటి విపక్షాల వల్లనే పార్లమెంటులో ఏ సమస్యా చర్చకు రావడం లేదు. ప్రభుత్వం కూడా ఇదే కోరుకుంటోంది. చర్చలు జరిగితే వారి వ్యవహారం కూడా బయట పడుతుంది. అయితే చర్చల కోసం సక్రమమైన పద్ధతిలో విపక్షాలు వ్యూహాత్మకంగా వ్యవహరించనంత కాలం రచ్చ సాగుతూనే ఉంటుంది.

# కర్నాటకలో బ్రేక్‌ఫాస్ట్ రాజకీయాలు

## డికె ఇంటికి వచ్చి అల్పాహారం చేసిన సిద్దు

## అధిష్టానం కోరుకుంటే డికె సిఎం అవుతారని కామెంట్



బెంగళూరు: కర్ణాటకలో నాయకత్వ మార్పు ఊహాగానాలు కొనసాగుతున్నాయి. ఈ ఊహాగానాల వేళ బ్రేక్‌ఫాస్ట్ రాజకీయాలు తెరపైకి వచ్చాయి. సీఎం మార్పుపై జరుగుతున్న ప్రచారం వేళ రెండు రోజుల క్రితం సీఎం సిద్ధరామయ్య నివాసానికి డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ వెళ్లిన విషయం తెలిసిందే. తాజాగా ఇప్పుడు డీకే ఇంటికి సీఎం సిద్ధూ బ్రేక్‌ఫాస్ట్‌కు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. తన ఇంటికి వచ్చిన సీఎంకు డీకే ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఇద్దరూ కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేశారు. బ్రేక్‌ఫాస్ట్ మీట్‌లో పలు అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది కర్ణాటకలో సీఎం సీటుపై రగడ కొనసాగుతున్న వేళ.. మరోసారి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేశారు. మంగళవారం ఉదయం ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ నివాసానికి
సీఎం సిద్ధరామయ్య వెళ్లారు. అనంతరం డీకే శివకుమార్‌కు
సీఎం పదవిపై సిద్ధరామయ్య మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. అధిష్ఠానం ఎప్పుడు ఆదేశిస్తే.. అప్పుడే డీకే సీఎం అవుతారన్నారు. ప్రస్తుతం తమ పార్టీ 2028 ఎన్నికలు, స్థానిక ఎన్నికల పైనే ప్రధానంగా దృష్టిసారించినట్లు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలే పార్టీ ప్రధాన లక్ష్యమని ఇరువురు నేతలు పేర్కొన్నారు. అల్పాహారం అనంతరం డీకేతో అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహం, రైతుల సమస్యలు సహా పలు ఇతర విషయాలపైనా చర్చించినట్లు సిద్ధరామయ్య తెలిపారు. ఈ విషయాల్లో చర్చలు జరపడానికి పార్టీ హైకమాండ్ పిలిస్తే తాము ఇద్దరం దిల్లీకి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వంలోని నేతలంతా ఐక్యంగా ఉన్నామని.. రాష్ట్రాభివృద్ధి కోసం కలిసి పని చేస్తున్నామన్నారు. 2028 ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. డిసెంబర్ 8న కాంగ్రెస్ ఎంపీల సమావేశం నిర్వహించడానికి ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఇటీవల డీకే శివకుమార్ సిద్ధరామయ్య నివాసానికి వెళ్లి.. అల్పాహారం చేసిన విషయం తెలిసిందే. అనంతరం ఇరువురు మీడియాతో మాట్లాడుతూ.. నాయకత్వ మార్పుపై కొద్ది రోజులుగా అందరిలో ఉన్న గందరగోళానికి తెరదించేందుకే ఈ బ్రేక్‌ఫాస్ట్ భేటీ జరిగిందన్నారు. భాజపా–జేడీఎస్ తమపై అసత్య ప్రచారాలు చేస్తోందని దుయ్యబట్టారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను ఉమ్మడిగా ఎదుర్కొంటామన్నారు. తమ మధ్య గతంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని.. ఇకముందు కూడా ఉండబోవని స్పష్టంచేశారు. ఇందులోభాగంగానే నేడు మరోసారి డీకే నివాసంలో భేటీ అయ్యారు.

# గంజాయి డాన్ కామాక్షమ్మకు చెక్

## ఆమె ఐదు ఇళ్లను నేలమట్టం చేసిన జనం

నెల్లూరు: నెల్లూరులో సీపీఎం నేత హత్య కేసులో ప్రధాన నిందితురాలు, గంజాయి మాఫియా లేడి డాన్ కామాక్షమ్మకు చెందిన ఐదు ఇళ్లను మంగళవారం స్థానికులు నేలమట్టం చేశారు. నేరస్తులను పెంచి పోషించడంతోపాటు గంజాయి మాఫియా నడుపుతూ.. కామాక్షమ్మ తమను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేసిందని ఈ సందర్భంగా స్థానికులు మండిపడ్డారు. తమ పిల్లలకు గంజాయి అలవాటు చేసి.. వారి జీవితాలతో చెలగాటం ఆడిందని వారు వాపోయారు. ఇదేమిటని ప్రశ్నించిన వారిపై ఆమె అనుచరులు తీవ్రంగా దాడి చేయడమే కాకుండా హత్యాయత్నాలకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెంచలయ్య హత్య కేసులో కామాక్షమ్మతోపాటు ఇతర నిందితులను కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.స్థానిక ఆర్డీటీ కాలనీలో కూల్చివేసిన ఇళ్లలో కామాక్షమ్మ తన తల్లి సోదరులతో నివాసం ఉంటుంది. ఈ కాలనీలోని నివాసాలను కేంద్రంగా చేసుకుని ఆమె పలు అరాచకాలకు పాల్పడిందని స్థానికులు వివరించారు. సీపీఎం నేత పెంచలయ్య హత్య కేసులో ప్రధాన నిందితులంతా
కామాక్షమ్మతోపాటు ఆమె అనుచరులేనని స్థానికులు వివరిస్తున్నారు. కొన్ని ఏళ్లుగా కామాక్షమ్మతోపాటు ఆమె అనుచరులు ఇక్కడే ఉంటూ.. ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా వీరంతా.. యువతకు గంజాయి అలవాటు చేసి తమ నేర సామ్రాజ్యాన్ని విస్తరించారని పేర్కొన్నారు. నేపథ్యంలో కామాక్షమ్మ, ఆమె మరిదితోపాటు పలువురు అనుచరులపై వివిధ నేరాల కింద పోలీసులు కేసులు నమోదు చేశారని స్థానికులు వివరించారు. ఎన్నో ఏళ్లుగా ఆమె చేస్తున్న అరాచకాలు భరిస్తున్నామని పేర్కొన్నారు. ఇటీవల ఆమెను పోలీసులు అరెస్ట్ చేశారు. దాంతో స్థానికులతోపాటు సీపీఎం నేతల ఆగ్రహం ఒక్కసారిగా కట్టలు తెంచుకుంది. దాంతో కామాక్షమ్మతోపాటు అమె బంధువులు, అనుచరుల నివాసాలను స్థానికులు కూలగొట్టారు.

# ఇమ్రాన్ పరిస్థితిపై ఆందోళన

## రోడ్డుపైకి వచ్చిన పార్టీ కార్యకర్తలు

## రావల్పిండిలో

## ఆందోళనలు..నిషేధాజ్ఞలు అమలు

లాహోర్: పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్ మృతి చెందినట్లు వస్తోన్న వార్తల నేపథ్యంలో పాక్‌లో ప్రజాందోళన మిన్నంటింది. ఇమ్రాన్ ఖాన్‌ను ఎందుకు దాస్తున్నారంటూ ప్రజలు రోడ్డెక్కింది ఆందోళనకు దిగారు. దీంతో రావల్పిండిలో తీవ్ర ఉద్రిక్త పరిస్తితులు ఏర్పడ్డాయి. అయితే ఇమ్రాన్ మృతిని ఆ దేశ ప్రభుత్వం ఖండించిన సంగతి తెలిసిందే. అయితే ఇమ్రాన్‌ఖాన్‌ను చూసేందుకు ఆయన కుటుంబసభ్యులను అనుమతించకపోవడం, అతని ఆరోగ్య పరిస్థితిపై ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంతో ఇమ్రాన్ పార్టీ తెహ్రీక్ ఏ ఇన్సాఫ్ కార్యకర్తలు దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టారు. మంగళవారం మాజీ ప్రధానికి అనుకూలంగా భారీ ర్యాలీకి రంగం సిద్ధం చేశారు. ఆందోళనకారులను అడ్డుకొనేందుకు ప్రభుత్వం రావల్పిండిలో సెక్షన్ 144 విధించింది. ప్రజా భద్రత దృష్ట్యా బుధవారం వరకు అన్ని బహిరంగ సభలు, ర్యాలీలు నిషేధిస్తూ.. ఉత్తర్వులు జారీ చేసింది. కొన్ని గ్రూపులు రావల్పిండిలో శాంతిభద్రతలకు భంగం కలిగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు జిల్లా ఇంటెలిజెన్స్ కమిటీ వెల్లడించింది. ఈ పరిణామాల వేళ ఇమ్రాన్‌ఖాన్ కుమారులు ఖాసీం, సులేమాన్ మీడియాతో మాట్లాడుతూ.. తమ తండ్రి విషయంలో ఏదో జరగకూడనిది జరిగినట్లు అనుమానం వ్యక్తంచేశారు. ఆయన సురక్షితంగా ఉన్నారా, లేదా? ఆరోగ్యంగా ఉన్నారా, మరణించారా అనే విషయాలు వెల్లడించకుండా జైలు అధికారులు తమను మానసికంగా హింసిస్తున్నారన్నారు. కోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ.. తమ తండ్రిని చూసేందుకు అనుమతించట్లేదన్నారు.



ఆయన ఆరోగ్య పరిస్థితిపై తమకు ఎలాంటి సమాచారం అందట్లేదని ఆందోళన వ్యక్తం చేశారు. గత నెలన్నర రోజుల నుంచి ఆయనను ఎవరూ కలవకుండా 'డెత్ సెల్'లో ఒంటరిగా నిర్బంధించినట్లు వస్తున్న వార్తలు తమను ఆందోళనకు గురిచేస్తున్నాయన్నారు. ఇమ్రాన్ ఖాన్ 2023 ఆగస్టు నుంచి అడియాలా జైలులో ఉన్న విషయం తెలిసిందే. అయితే, ఆయన మృతి చెందినట్లు సోషల్‌మీడియాలో ఒక్కసారిగా వదంతులు తెర పైకి వచ్చాయి. బలూచిస్థాన్ రెబల్స్‌కు చెందిన 'ఎక్స్' ఖాతాలో దీనికి సంబంధించిన పోస్ట్ చేసింది. పాక్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ అసీమ్ మునీర్, నిఘా విభాగం ఐఎస్ఐ కలిసి ఆయన్ని హతమార్చినట్లు వార్తలు వస్తున్నాయని రాసుకొచ్చింది. అలాగే పలు మీడియా సంస్థలు కూడా దీనికి సంబంధించి వార్తలను ప్రచురించినట్లు సామాజిక మాధ్యమాల్లో పలువురు పోస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో ఇమ్రాన్ సోదరీమణులు ఇటీవల జైలు వద్దకువెళ్లి ఆయనను కలిసేందుకు ప్రయత్నించగా.. పోలీసులు అందుకు అనుమతించకుండా.. తమపై విచక్షణారహితంగా దాడి చేశారని వారు వాపోయారు. దీంతో ఇమ్రాన్ పార్టీ తెహ్రీక్ ఏ ఇన్సాఫ్ కార్యకర్తలు ఆందోళనలు చేపట్టారు.

# పార్లమెంట్‌లో సంచార్ సాథీపై రగడ

## ప్రజల ప్రైవసీని దెబ్బతీసేదిని మండిపడ్డ విపక్షం

## దీనిని వెంటనే తొలగించాలని డిమాండ్

## అసవరం లేకుంటే తొలగించవచ్చన్న సింధియా

న్యూఢిల్లీ: పార్లమెంట్‌లో సంచార్ సాథీపై అంశంపై తీవ్రస్థాయిలో చర్చ జరిగింది. ప్రధానంగా కాంగ్రెస్, శివసేన, తదితర పార్టీలు దీనిని తీవ్రంగా విమర్శిస్తూ ఇది.. ప్రజల ప్రైవసీ ఉల్లంఘనే అంటూ సభా కార్యక్రమాలకు అడ్డుతగిలాయి. దీంతో సభలో తీవ్ర గందరగోళం ఏర్పడింది. విపక్ష కాంగ్రెస్ దీని మీద వాయిదా తీర్మానం దాఖలు చేసి సంచార్ సాథీపై విస్తృత చర్చ కావాలని డిమాండ్ చేసింది.

సంచార్ సాథీ యాప్.. ఫోన్ యూజర్ల కదలికల్ని, మెసేజెస్, కాల్స్ మానిటర్ చేస్తుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ దీనిని ఇదొక డిస్టోపియన్ టూల్ అని.. ఇది ప్రతి భారతీయుడిని మానిటర్ చేయడమే కాకుండా.. వారి ఆర్థిక హక్కులపై దాడిగా అభివర్ణించారు. దీని అమలు రాజ్యాంగ విరుద్ధమని విమర్శించారు. కాంగ్రెస్ ఎంపి రేణుక చౌదరి దీనిపై వాయిదా తీర్మానం దాఖలు చేశారు. మరో ఎంపిప్రియాంక చతుర్వేది మాట్లాడుతూ ఇది ఒక దారుణమైన పరిణామమని.. ఇది భవిష్యత్‌లో నియంతృత్వానికి దారితీస్తుందన్నారు. ప్రజల గోప్యతను హరిస్తుందన్నారు. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాగరిక ఘోష్ కూడా దీనిని తీవ్రంగా తప్పుబట్టారు. ఇది ప్రభుత్వంపై నమ్మకాన్ని సన్నగిల్లేలా చేస్తుందని విమర్శించారు. విపక్షాల ఆందోళన నేపథ్యంలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు.. సంచార్ సాథీ యాప్ పై వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. సంచార్ సాథీ మీద చర్చకు ప్రభుత్వం వ్యతిరేకం కాదని, కానీ ఎజెండా ప్రకారం సెషన్‌లో 14 బిల్లులపై ఫోకస్ పెడదామని సూచించారు. అటు, డిపార్ట్ మెంట్ ఆఫ్ టెలికామ్ కూడా దీనిపై స్పందించింది. సంచార్ సాథీ కేవలం ప్రజల సైబర్ సెక్యూరిటీ కోసం ఉద్దేశించింది మాత్రమేనని, ఇందులో ప్రైవసీ ఉల్లంఘన లేదంది. ఈ యాప్ యూజర్ డేటా రక్షిస్తుందని తెలియజేసింది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి జ్యోతిరాధిత్య సింధియా కీలక ప్రకటన చేశారు. స్మార్ట్‌ఫోన్ యూజర్లు తమ మొబైల్ నుంచి సంచార్ సాథీ యాప్‌ను డిలీట్ చేసుకోవచ్చని చెప్పారు. ఆ యాప్ తప్పనిసరి కాదని ఆయన క్లారిటీ ఇచ్చారు. ఇండియాలో స్మార్ట్‌ఫోన్లు తయారు చేసే కంపెనీలకు ఇటీవల కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ కీలక ఆదేశాలు ఇచ్చింది. కచ్చితంగా స్మార్ట్‌ఫోన్లలో ప్రభుత్వ సంబంధిత సంచార్ సాథీ యాప్‌ను ప్రీ–ఇన్‌స్టాల్ చేసి ఉంచాలని పేర్కొన్నది. ఆ ఆదేశాలను విపక్షాలు తప్పుపడుతున్నాయి. సంచార్ సాథీ యాప్ వల్ల గోపత్యకు భంగం కలిగే అవకాశాలు ఉన్నట్లు విమర్శలు చెబుతున్నారు. భారత్‌లో విక్రయించే అన్ని మొబైళ్లలో ప్రభుత్వం రూపొందించిన సైబర్ సెక్యూరిటీ యాప్ సంచార్ సాథీని డిఫాల్ట్‌గా అందించాలని కేంద్రం మొబైల్ తయారీ సంస్థలను ఆదేశించింది. దీనిపై సోమవారం రాత్రి పీఐబీ ప్రెస్‌నోట్‌ను విడుదల చేసింది. ఈ ఆదేశాల అమలుకు 90 రోజుల గడువు ఇచ్చిన కేంద్రం.. దానికి సంబంధించి 120 రోజుల్లో నివేదిక ఇవ్వాలని ప్రెస్‌నోట్‌లో స్పష్టం చేసింది. దీనిపై విపక్షాలు గగ్గోలు పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం కేంద్రం వెనక్కి తగ్గింది. ఇది తప్పనిసరి కాదని వెల్లడించింది. ఆ యాప్‌ను డిలీట్ చేసుకోవచ్చని చెప్పింది. అయితే దేశాన్ని నియంతృత్వం వైపు తీసుకెళ్తున్నారని కాంగ్రెస్ ఎంపి ప్రియాంకాగాంధీ దుయ్యబట్టారు. ఫోన్లపై నిఘానో, సంచార్ సాథీ యాప్ విషయమో కాదు.. అన్ని అంశాల్లో వారి వైఖరి అలాగే ఉందని కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఇది పెగాసస్ ప్లస్‌ప్లస్. బిగ్ బ్రదర్ మన ఫోన్‌ను, మొత్తం మన ప్రైవేటు జీవితాన్ని స్వాధీనం చేసుకుంటాడని కాంగ్రెస్ నేత కార్తి చిదంబరం తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అయితే విపక్షాలు పార్లమెంట్ సమావేశాలకు అంతరాయం సృష్టించొద్దని, అన్ని అంశాలపైనా చర్చించేందుకు సిద్ధమని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఆ విమర్శలను తోసిపుచ్చారు. కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా స్పందించారు. ఆ యాప్‌ను వాడాలనుకోకపోతే.. మొబైల్ ఫోన్ వినియోగదారులు దానిని తొలగించే ఆప్షన్ ఉందని వెల్లడించారు. మీరు దానిని కొనసాగించాలని అనుకుంటే.. మీ ఫోన్‌లో ఉంచుకోవచ్చు. డిలీట్ చేయాలనుకుంటే చేసేయొచ్చు. మీరు ఫోన్ కొనుగోలు చేసినప్పుడు ఎన్నో యాప్‌లు ముందుగానే ఇన్‌స్టాల్ అయి ఉంటాయి. అవి వద్దనుకుంటే తొలగించుకుంటాం కదా. ఇది యూజర్ల రక్షణకు సంబంధించిన అంశం. ఇందులో తప్పనిసరి ఏమీ లేదు. మీరు రిజిస్టర్ కాకపోతే.. అది అచేతనంగా ఉండిపోతుంది. డిలీట్ కూడా చేసుకోవచ్చు. అయితే మోసం నుంచి తమను తాము రక్షించుకోవడానికి ఒక యాప్ ఉందని ప్రతిఒక్కరికీ తెలియదు. కాబట్టి ఆ సమాచారాన్ని వెల్లడి చేయడం ప్రభుత్వ బాధ్యత' అని మంత్రి వెల్లడించారు. ఫోన్ తయారీదారులకు ఆదేశాలు జారీ చేయడం వెనకగల కారణం ఇదేనన్న ఉద్దేశంలో సమాధానం ఇచ్చారు.

# పవన్ జీ క్షమాపణలు చెప్పండి

**లేదంటే తెలంగాణలో మీ సినిమాలు ఆడవ్**

**సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి హెచ్చరిక**

హైదరాబాద్: ఎపి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు రాజకీయాలు తెలియవని తెలంగాణ రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. పవన్ కల్యాణ్ తెలిసీ తెలియకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. డిప్యూటీ సీఎం కాగానే ఆయన ఏదేదో మాట్లాడుతున్నారని తెలిపారు. ఇటీవల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కోనసీమలో పర్యటించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లో కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను ఆయన డిమాండ్ చేశారు. పవన్ క్షమాపణ చెబితే.. తెలంగాణలో ఆయన సినిమా ఒకటి, రెండు రోజులు ఆడుతుందన్నారు. లేకుంటే సినిమాలు ఆడవని మంత్రి కోమటిరెడ్డి చెప్పారు. పవన్ కల్యాణ్ సోదరుడు చిరంజీవి సూపర్ మ్యాన్ అని ఈ సందర్భంగా అభివర్ణించారు. ఆయనకు రాజకీయాలతో సంబంధం లేదని గుర్తు చేశారు. అన్ని తెలుసుకుని మాట్లాడితే మంచిదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు మంత్రి హితవు పలికారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యల వల్ల తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తాము ఎంతో నష్టపోయామని ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ ఆదాయాన్ని విశాఖపట్నం, కాకినాడ, తిరుపతికే వాడుకున్నారని వివరించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ వల్ల నష్టపోయామని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నామని మంత్రి కోమటిరెడ్డి చెప్పుకొచ్చారు. కోనసీమ ప్రాంతంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ నాయకుల దిష్టి వల్ల ఈ ప్రాంతంలోని కొబ్బరి మొక్కలు ఎండిపోయాయంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై తెలంగాణలోని రాజకీయ నాయకులు తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బేషరతుగా క్షమాపణలు చెప్పాలంటూ తెలంగాణ నేతలు డిమాండ్ చేస్తున్నారు.

# చనిపోయిన కార్మిక కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు వచ్చేంతవరకు పోరాటాలు విరమించేది లేదు

**17వ రోజు నిరాహార దీక్షలలో కార్మికులు నిరసన: ఏఐటియుసి, ఐఎఫ్టియు**

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్**



ఎమ్మినూరు మున్సిపాలిటీలో విధులు నిర్వర్తిస్తూ మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇచ్చేంతవరకు పోరాటాన్ని విరమించేది లేదని తాలూకా అధ్యక్షుడు వీరేష్ పట్టణ కార్యదర్శి విజయేంద్ర, ఐఎఫ్టియు నాయకులు రాజు తెలిపారు. 17వ రోజు దీక్షల సందర్భంగా దీక్షల శిబిరంలో ఉద్యోగాలు కల్పించాలని నిరసన వ్యక్తం చేయడం జరిగిందని వారు తెలిపారు. 17 రోజుల నుండి కార్మికుల రోడ్డు మీద కూర్చుని వివిధ రూపాలలో నిరసన వ్యక్తం చేయడం జరుగుతుందని కాబట్టి తక్షణమే సంబంధిత అధికారులు చనిపోయిన కార్మికుల కుటుంబాలను దృష్టిలో పెట్టుకుని వారి తక్షణమే సంబంధిత అధికారులు చనిపోయిన కార్మికుల కుటుంబాలను దృష్టిలో తక్షణమే వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు కల్పించి ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. కాబట్టి మున్సిపల్ కమిషనర్ మరియు నియోజకవర్గ శాసనసభ్యులు వీరి సమస్యపై దృష్టి సారించి తక్షణమే వీరిని ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక నాయకులు ఎల్లప్ప, శివకృష్ణ, ప్రతాప్, రాజు, భీమన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# పత్తి పంటను క్వింటాలు 12 వేలకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలి....

**కేంద్ర ప్రభుత్వం పత్తిలో తేమ 12 శాతము నుండి 20 శాతానికి పెంచి సీసీఐ ద్వారా కొనుగోలు చేయాలి.....**

**ఉదయం న్యూస్ :దేవనకొండ డిసెంబర్ 3**





రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగ సమస్యలు పరిష్కరించాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, అధిక వర్షాలు, తుఫానుల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు డిసెంబర్ 10న జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గ,మండల కేంద్రాల్లో జరుగు నిరసనలు జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి లు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం దేవనకొండ సీపీఐ కార్యాలయం నందు సీపీఐ నాయకులు వై.శేఖర్ అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో వారు మాట్లాడుతూ... జిల్లాలో అధిక వర్షాలు, తుఫానులు కారణంగా రైతులు పండించిన ఉల్లి, టమోటా, పత్తి, వేరుశనగ పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పత్తి రైతుల బాధలు వర్ణాతీతం అని పేర్కొన్నారు. రైతులు పత్తి పంటను అమ్ముకోవడం చాలా ఇబ్బందికరంగా మారిందని సీసీఐ ద్వారా పత్తిని కొనుగోలు చేస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం రకరకాల షరతుల తో రైతులను వేధిస్తున్నారని ఆరోపించారు. దీని కారణంగా రైతులు పత్తి పంటను అమ్ముకోలేక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. పత్తిలో తేమ 12 శాతం పైగా ఉందని పత్తిని సీసీఐ ద్వారా కొనకుండా తిరస్కరిస్తున్న కారణంగా బయట తక్కువ రేటుకి పత్తిని అమ్ముకొని నష్టపోతున్నారని తెలిపారు. తక్షణమే షరతులను తొలగించి, పత్తిలో 20 తేమ శాతం ఉన్నప్పటికీ,సిసిఐ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని,రైతులు పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేస్తూ జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాల్లో డిసెంబర్ 10 న నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, మండల కేంద్రమైన ఆస్పరిలో జరుగు రోడ్డు దిగ్బంధనం కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ గారు పాల్గొంటారని, కనుక ఆస్పరిలో జరుగు నిరసన కార్యక్రమంలో రైతు సోదరులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి ఎమ్.నరసరావు, సహాయ కార్యదర్శి సి.బజారి, రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షులు వై.కండప్ప, పట్టణ సహాయ కార్యదర్శులు వి.రాజశేఖర్,కృష్ణ,మండల కార్యవర్గ సభ్యులు కిష్టన్న,పెద్ద రంగన్న,భూపేష్,భాస్కర్,ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎమ్.రామాంజనేయులు, నల్ల చలమల శాఖ కార్యదర్శి ఎర్రి స్వామి కోటకొండ శాఖ కార్యదర్శి హరిచంద్ర కుంకనూరు శాఖ కార్యదర్శి గోపాల్ సిపిఐ మండల నాయకులు లక్ష్మన్న దస్తగిరి రఫీ పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లపై ప్రభుత్వం స్పష్టతనివ్వాలని రౌండ్ టేబుల్ సమావేశంలో బీసీ నాయకుల డిమాండ్

**కర్నూలు, 03 డిసెంబర్ 2025:**



త్వరలో జరగబోయే ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లపై ప్రభుత్వం వెంటనే స్పష్టతనివ్వాలని కర్నూలు బిర్లా కాంపౌండ్‌లోని సాయి వసంత్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో బీసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ సమావేశాన్ని బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆనంద్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించగా, బీసీ రిజర్వేషన్ల పోరాట సమితి జాతీయ కార్యదర్శి బత్తుల లక్ష్మీకాంతయ్య అధ్యక్షత వహించారు. సమావేశంలో పాల్గొన్న ప్రముఖ నాయకులు:యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు అయ్యన్న యాదవ్, బిసి ఫెడరేషన్ అధ్యక్షుడు ధనుంజయ ఆచారి, అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షుడు సింధూ నాగేశ్వరరావు, మహిళా సంఘం అధ్యక్షురాలు చంద్రిక, సీనియర్ మహిళా నాయకురాలు నాగేశ్వరి నాయుడు, బీసీ సంఘాల %జీూజ% ఛైర్మన్ టీజీ శ్రీనివాసులు, బీసీ యువ నాయకులు శ్రీరామ్ యాదవ్, వెంకటేశ్వర్లు, రవి, రాము యాదవ్, భరత్ భూషణ్, లక్ష్మన్న, ప్రియాంక యాదవ్, రాము, సవారన్న తదితరులు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ "జనాభాలో సగం భాగం ఉన్న బీసీ వర్గాలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అన్యాయం ఎదుర్కొంటున్నాయి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం 50% రిజర్వేషన్లు ఇవ్వాలనే విషయంపై ప్రభుత్వం తక్షణం స్పష్టతనివ్వాలి. శాస్త్రీయ పద్ధతిలో కుల గణన నిర్వహించి బీసీల నిజమైన జనాభా సంఖ్యను ప్రకటించాలి. వివిధ బీసీ కులాల కార్పొరేషన్లకు తగిన బడ్జెట్ కేటాయించాలి. బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి. బీసీ విద్యార్థులకు 100% ఫీజు రీయింబర్స్మెంట్‌ను సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలి." అని వారు పేర్కొన్నారు. అలాగే, బీసీల హక్కుల కోసం, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల కోసం దశలవారీగా రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు ఆనంద్ బాబుఅధ్యక్షులు, బీసీ స్టూడెంట్ ఫెడరేషన్.

# గోరంట్ల అంగన్వాడీ కేంద్రం పని తీరు పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్



**కర్నూలు, డిసెంబర్ 03**: కోడుమూరు మండలం అంగన్వాడీ కేంద్రం పని తీరు పట్ల జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు..సక్రమంగా విధులను నిర్వహించని అంగన్వాడీ టీచర్ ఫాతిమా ను విధుల నుండి తొలగించాలని కలెక్టర్ ఐసీడీఎస్ పిడి విజయను ఆదేశించారు..బుధవారం కోడుమూరు మండలం గోరంట్ల గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న టేక్ హోమ్ రేషన్ , పిల్లలకు అందిస్తున్న పాలు, గుడ్లు తదితర పదార్థాలను, రిజిస్టర్ లను పరిశీలించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంగన్వాడీ కేంద్రాన్ని శుభ్రంగా లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫుడ్ రిజిస్టర్లను పరిశీలించి, అంగన్వాడీ కేంద్రంలో ఉన్న పదార్థాల స్టాక్ కు, రిజిస్టర్ లకు పొంతన కుదరకపోవడంతో కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. స్టాక్ రిజిస్టర్ లో 1309 గుడ్లు స్టాక్ ఉన్నాయని, మిగిలినవి గర్భవతులకు పంపిణీ చేసినట్లు ఉండగా, ఫిజికల్ గా కేంద్రంలో 1584 గుడ్లు ఉన్నాయని గుర్తించారు.

# క్రాంతి మండల సమైక్య ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ విభిన్న ప్రతిభవంతుల దినోత్సవం

**ఉదయం న్యూస్: దేవనకొండ డిసెంబర్ 3**





దేవనకొండ మండలంలోని అంతర్జాతీయ విభిన్న ప్రతిభవంతుల దినోత్సవం ఎంపీడీవో ఆఫీస్ ఆవరణం నందు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ విభిన్న ప్రతిభవంతుల దినోత్సవనికి అన్ని గ్రామాల నుండి విభిన్న ప్రతిభవంతులు దాదాపుగా 150 మంది హాజరు కావడం జరిగింది తరువాత అవికలాంగులు అందరు కలిసి ముందుగా ర్యాలీకి వెళ్లి ర్యాలీలో వికలాంగుల హక్కులను రక్షించాలి, వికలాంగులకు 5% రిజర్వేషన్ అమలు చేయాలి, వికలాంగులను అడ్డ పేర్లతో పిలవరాదు, వికలాంగులను సొంత పేర్లతోనే పిలవాలి, వికలాంగుల పొదుపు సంఘాలు వర్ధిల్లాలి, వికలాంగుల హక్కుల చట్టం 2016 అమలు చేయాలి అంటూ ర్యాలీని నిర్వహించి ర్యాలీని విజయవంతం చేయడం జరిగింది. ర్యాలీ నిర్వహణ తరువాత స్టేజ్ పైకి ముఖ్య అతిథులుగా హాజరైనటువంటి వారిని ఆహ్వానించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో జ్యోతి, ఏపిఎం లక్ష్మమ్మ,ఎస్ఐ నరేష్, ఎంఈఓ తిమ్మారెడ్డి, ఆంధ్రప్రదేశ్ బ్యాంక్ మేనేజర్ సుగుణాకర్, అన్నదాత వేణు మారాజ్,మరియు టిడిపి మండల కన్వీనర్ విజయ భాస్కర్ గౌడ్, జనసేన ఆలూరి ఇంచార్జి వెంకప్ప ఎంపీపీ లుముంబా, ఏపీవో రాజు నాయక్, టిడిపి యువ నాయకులు కాకర్ల శాంతి కుమార్,ఐ ఆర్ టి టీచర్స్, ఆర్డిటి సీఈవో ఏం పేరు చిన్న ఓబులేసు, ఆడిటి ఏరియల్ టీం లీడర్ ధనుంజయ, కార్యకర్తలు క్రాంతి మండల సమైక్య ప్రెసిడెంట్ ధోని బజారి పాల్గొనడం జరిగింది క్రాంతి మండల సమైక్య ప్రతినిధులు సంఘం సభ్యులు ఉద్దేశించి ముఖ్య అతిథులు ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ చట్టం పొందిపరచినట్లు సెక్షన్ 91 మరియు 92 మరియు 93 వీటి ద్వారా దివ్యాంగులకు ఈ చట్టాల ద్వారా న్యాయం పొందవచ్చు అని తెలియజేశారు .వీటి ద్వారా వికలాంగులకు అత్యాచారాలు జరిగిన అఘాయిత్యాలకు పాల్పడిన వారి పరికరాలకు దృశ్యం చేసిన ఈ సెక్షన్ ద్వారా రెండు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల వరకు జైలు శిక్ష ఉంటుందని లక్ష రూపాయలు జరిమానా ఉంటుందని వికలాంగులకు ఏ న్యాయం కావాలన్నా చట్టాల ద్వారా న్యాయం పొందవచ్చు అని తెలియజేశారు. అదేవిధంగా ఏపిఎం లక్ష్మమ్మ మాట్లాడుతూ దివ్యాంగులకు పొదుపుల ద్వారా లోన్లు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. శ్రీ నిధి కింద కూడా లోన్లు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు బ్యాంకుతో అనుసంధానం చేసి లోన్లు ఇవ్వడం జరుగుతుంది అని తెలియజేశారు. మరియు దివ్యాంగుల జీవనోపాధి కోసం కోళ్ల పెంపకము పాడి పరిశ్రమ పొందుటకు తమ వంతు సహాయం అందిస్తామని తెలియజేశారు. రాజు నాయక్ మాట్లాడుతూ ఎనర్జీఎస్ కింద వికలాంగులకు వంద రోజులు ఉపాధి హామీ పనులు కల్పించడం జరుగుతుంది

. వికలాంగులు చెయ్యగల సోమత గల పనులను ఊరికి దగ్గరలో వారి చేయగలిగిన పనులను కల్పిస్తూ సకలాంగుల కంటే వికలాంగులకు అదనపు కూలి చార్జీలను ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. టిడిపి సీనియర్ నాయకులు కాకర్ల శాంతి కుమార్ వికలాంగులకు తమ వంతు సహాయం చేయడానికి ఎల్లప్పుడూ ముందుగా ఉంటానని తెలియజేయడం జరిగింది. టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్ మరియు ఎంపీపీ లు ముంబా విభిన్న ప్రతివంతల దినోత్సవం గురించి వివరించడం జరిగింది. అదేవిధంగా తమకు అవసరమైన ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవడం కోసం సహాయ సహకారాలు అందించడానికి ఎల్లప్పుడు ముందుగా ఉంటామని తెలియజేశారు. మరియు పరికరాల క్యాంపులు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఐ ఈ ఆర్ టి టీచర్లు పాల్గొని దివ్యాంగుల కోసం ఎల్లప్పుడూ పనిచేయడం జరుగుతుందని అదేవిధంగా వికలాంగులకు విద్యాబుద్ధులు నేర్పడం జరుగుతుందని తెలియజేశారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ధోని బజారి, ఉపాధ్యక్షులు ఎం ఆనంద్, సెక్రటరీ ఎం యల్లేశ్వర , ఈసీ మెంబర్స్ , నాగరాజు,రాఘవేంద్ర,బాలరాజు,మద్దిలేటి,ఈరన్న, వీరేష్, పల్లె దొడ్డి రామకృష్ణ, దేవనకొండ రఫీ, పత్తికొండ శీనన్న, మల్లికార్జున మల్లికార్జున,స్వాములవారు,యుగంధర్, గ్రామాలగ్రూప్ సభ్యులు పాల్గొనడం జరిగిందని తెలియజేశారు

# అంగవైకల్యం శరీరానికి మాత్రమే.. సంకల్పానికి కాదు

**ఉమెన్ డెవలప్మెంట్ , చైల్డ్ వెల్ఫేర్ , డిజేబుల్ ఓల్డ్ ఏజ్ , ట్రాన్స్ జెండర్ కమిటీ చైర్మన్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత**

**కర్నూలు,డిసెంబర్ 03**




అంగవైకల్యం శరీరానికి మాత్రమే.. సంకల్పానికి కాదని ఉమెన్ డెవలప్మెంట్ , చైల్డ్ వెల్ఫేర్ , డిజేబుల్ ఓల్డ్ ఏజ్ , ట్రాన్స్ జెండర్ కమిటీ చైర్మన్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత పేర్కొన్నారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ సునయన ఆడిటోరియం లో విభిన్న ప్రతిభావంతుల శాఖ ఆధ్వర్యంలో 66వ అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమెన్ డెవలప్మెంట్ , చైల్డ్ వెల్ఫేర్ , డిజేబుల్ ఓల్డ్ ఏజ్ , ట్రాన్స్ జెండర్ కమిటీ చైర్మన్ గౌరు చరిత ( పాణ్యం శాసనసభ్యులు) జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...అంగవైకల్యం శరీరానికి మాత్రమేనని, మనసుకు , మీరు సాధించాలని అనుకున్న సంకల్పానికి కాదని తెలుపారు. విభిన్న ప్రతిభావంతులు ప్రస్తుత సమాజంలో అన్ని రంగాలలో గణనీయంగా రాణిస్తున్నారని , సంకల్పబలంతో ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక విభిన్న ప్రతిభావంతులకు చాలా పథకాలు అమలు చేస్తూ ఉందని, అందులో భాగంగా వారికి ఇచ్చే పెన్షన్ను 3000 రూపాయల నుండి 6000 రూపాయలకు పెంచడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నన్ను విమెన్ డెవలప్మెంట్ చైల్డ్ వెల్ఫేర్ , ట్రాన్స్ జెండర్ , ఓల్డ్ ఏజ్ , డిజేబుల్ విభాగాలకు చెందిన కమిటీ చైర్మన్ గా నియమించారని తెలిపారు. విభిన్న ప్రతిభావంతుల బ్యాక్లాగ్ పోస్టుల భర్తీ , పనిచేసే ప్రదేశంలో ర్యాంప్ , లిఫ్ట్ , టాయిలెట్ సౌకర్యాలు , వసతి గృహం ను త్వరలో పూర్తి చేయించే చర్యలు చేపడతామని ఆమె తెలిపారు.. ఉద్యోగస్తులకున్న ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్ సంబంధించిన సమస్యలు తొలగించే ప్రయత్నం చేస్తామని , ఎక్కువ ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి ఆ విధంగానే సదరం సర్టిఫికెట్ వచ్చేలాగా విభిన్న ప్రతిభావంతుల్లో ఉన్న ఆరు విభాగాలకు చెందిన సమస్యలను కమిటీ ద్వారా చర్చలు చేసి పరిష్కరిస్తామని కమిటీ చైర్మన్ మరియు పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత హామీ ఇచ్చారు. విభిన్న ప్రతిభావంతులకు 66 వ అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు.. జిల్లా న్యాయ సేవా సాధికారత సంస్థ సెక్రటరీ లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ... విభిన్న ప్రతిభావంతుల 2016 చట్టంలో 21 డిజెబిలిటీ అంశాలను చేర్చడం చేసి చట్టాన్ని బలపరచడం జరిగిందని ఇందులోని 12వ క్లాజ్ ప్రకారం అందరికీ సమన్యాయం కలిగే అవకాశం ఉందని తెలిపారు. తాను జిల్లాకు వచ్చిన తర్వాత విభిన్న ప్రతిభావంతుల కొరకు అన్ని కోర్టు కార్యాలయాల్లో ర్యాంపులు , టాయిలెట్స్ , వీల్ చైర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఆరోగ్య సమస్యలు ఉన్నప్పుడు ఆసుపత్రులలో సహాయకులు లేకుండా కూడ విభిన్న ప్రతిభావంతులకు వైద్య సౌకర్యం అందించే చర్యలు తీసుకోవాలని ఈ రోజు వెబ్ నార్ ద్వారా సుప్రీంకోర్టు జడ్జ్ జస్టిస్ విక్రమ్ నాథ్ గారు అన్ని ప్రభుత్వ శాఖలకు ఆదేశాలు ఇవ్వటం జరిగిందని తెలిపారు. ఆర్టీసీ బస్సులలో కూడా వారికి కూర్చోవడానికి సీట్లు రిజర్వ్ చేయాలని లోక్ అదాలాత్ న్యాయస్థానం ద్వారా రాష్ట్రం మొత్తానికి ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. జిల్లా న్యాయ స్థానం లో ఫోన్ నెంబర్:- 15100 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని దీని ద్వారా విభిన్న ప్రతిభావంతులకు జిల్లా న్యాయ సేవ సాధికారిత సంస్థ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సేవలు అందుబాటులోకి తీసుకుని వచ్చామని మీ హక్కులకు భంగం కలిగినప్పుడు వీటిని వినియోగించుకోవాలని కోరారు. జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ... విభిన్న ప్రతిభావంతులు ధైర్యవంతులుగా ఉత్సాహవంతులుగా ఉంటారని తెలిపారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న అన్ని సౌకర్యాలు గ్రామాలాలో చిట్ట చివర ఉన్న విభిన్న ప్రతిభావంతులకు కూడా చేరాలని అప్పుడే ఈ సమావేశానికి సార్థకత ఉంటుందని వారు కన్న కలలు సహకారం కావాలని ఆ విధంగా అందరూ కృషి చేయాలని కోరారు. అప్పుడే వారికి ప్రపంచంపై విశ్వాసం , నమ్మకం పెరుగుతుందని దీని వలన రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. విభిన్న ప్రతిభావంతులకు చెందిన చట్టం 2016 లో వచ్చినప్పటినుండి అందరికీ పూర్తి అవగాహన వచ్చిందని ప్రభుత్వము నుండి రావలసిన అన్ని సహాయ సహకారాలు పొందుతూ ఉన్నారని , ప్రభుత్వము తరపున కార్యాలయాల్లో ర్యాంపులు , టాయిలెట్లు , వెయిటింగ్ రూమ్స్ మొదలగునవి ఏర్పాటు చేయడం జరుగుతుందని , ఉద్యోగాలలో రిజర్వేషన్ ఉన్నదని , ప్రభుత్వ మరియు ప్రైవేటు కళాశాలలో వీరికి కావలసిన నైపుణ్యంతో కూడిన విద్య అందుబాటులో ఉన్నదని, గతం కంటే ఇప్పుడు అక్షరాస్యత బాగా మెరుగుపడిందని , అన్ని రంగాల్లో బాగా రాణిస్తున్నారని జాయింట్ కలెక్టర్ తెలియజేశారు.. స్వాగత ఉపన్యాసంలో విభిన్న ప్రతిభావంతుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఫాతిమా రయిస్ మాట్లాడుతూ... జిల్లాలో విభిన్న ప్రతిభావంతులకు ఇస్తున్న సౌకర్యాల గురించి వివరించారు. పట్టణ విభిన్న ప్రతిభావంతులకు మెప్మా ద్వారా 3 కోట్ల 80 లక్షల 30 వేల రూపాయల పీఎం స్వానిధి చెక్కును అందజేశారు. విభిన్న ప్రతిభావంతులు టీచర్


బాబురావు తన గాత్రంతో ఆహుతులను అలరించారు. విభిన్న ప్రతిభావంతుల నాయకులు రాఘవయ్య , బాబురావు , అనిల్ కుమార్ , రాధా మనోహరి , రాజామణి , ఎల్లప్ప , వీరేష్ , డాక్టర్ గ్రేస్ సెలెస్టియల్ , భార్గవ్ చౌదరి , సాదిక్ భాషా మొదలగువారు పాల్గొని వారి సమస్యలను ప్రస్తావిస్తూ ప్రసంగించారు. చివరగా విభిన్న ప్రతిభావంతుల నాయకులకు వారి సేవలను కొనియాడుతూ సన్మానముచేశారుఈ కార్యక్రమం లో పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత రెడ్డి , ఏ.డి. విభిన్న ప్రతిభావంతుల శాఖ ఫాతిమా రయిస్ , డి ఆర్ డి ఏ పి.డి రమణా రెడ్డి, సి.ఈ.ఓ. సెట్కూరు వేణుగోపాల్ , మెప్మా పి.డి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతులను వెనక్కి పంపించవద్దు

**జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి**



కర్నూలు, డిసెంబర్ 03:- పత్తి లో తేమ శాతం సీసీఐ వారు కొనుగోలు చేసే దాని కంటే ఎక్కువ శాతం ఉన్నట్లయితే రైతులను వెనక్కి పంపించకుండా మిల్లుల ద్వారా కొనుగోలు చేయించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి మార్కెటింగ్ ఏడి ని ఆదేశించారు....బుధవారం ఆదోని లో బత్తిన అభిరామ్, లక్ష్మీ చెన్నకేశవ జిన్నింగ్ %ు% ప్రెస్సింగ్ యూనిట్ లలో సీసీఐ ద్వారా జరుగుతున్న పత్తి కొనుగోలు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు..ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ ఏ మండలం నుండి వచ్చారు, తీసుకొచ్చిన పత్తిని సిసిఐ వారు కొనుగోలు చేశారా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ రైతులను ఆరా తీశారు? తాము తీసుకొచ్చిన పత్తిని తేమ శాతం ఆధారంగా సీసీఐ వారు కొనుగోలు చేస్తున్నారన్నారు.. కొంచెం రంగు మారినట్లయితే కొనుగోలు చేయడం లేదని, స్లాట్ బుకింగ్ లో సమస్యలు ఎదురవుతున్నాయని రైతులు కలెక్టర్ కి వివరించారు... స్లాట్ బుకింగ్ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగిందన్నారు.. స్లాట్ బుకింగ్ చేసే సమయంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది సాయం చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు... పత్తిని తీసుకొని వచ్చే సమయంలో బాగా ఆరబెట్టి , పొట్టు తీసుకొని రావాలని కలెక్టర్ రైతులకు సూచించారు... వచ్చే సారి పత్తి పంట వేసినట్లయితే, ఇప్పటి లాగా పత్తి పంట ఒకటే వేసి వాటి మీద ఆధారపడకుండా, పత్తి పంట మధ్యలో కంది పంట వేయాలని కలెక్టర్ రైతులకు సూచించారు...పత్తి కొనుగోలు కేంద్రాలలో తూకం యంత్రాలలో సాంకేతిక లోపాలు లేకుండా చూడాలన్నారు... తూకపు యంత్రాలు, మాయిశ్చరైజర్ మెషిన్ ను స్వయంగా పరిశీలించిన కలెక్టర్పత్తి కొనుగోలు ప్రక్రియలో భాగంగా తూకం యంత్రాలు ఏ విధంగా పని చేస్తున్నాయని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.. అనంతరం పత్తి తేమ శాతం ఎంత ఉందని కలెక్టర్ మాయిశ్చరైజర్ మెషిన్ ద్వారా స్వయంగా పరిశీలించారు..కార్యక్రమంలో ఆదోని ఇంచార్జ్ సబ్ కలెక్టర్ అజయ్ కుమార్, మార్కెటింగ్ ఏడి నారాయణమూర్తి, వ్యవసాయ శాఖ అధికారి బాలవర్ధి రాజు, ఆదోని తహసిల్దార్ రమేష్ తదితరులు పాల్గొన్నారు....




# పట్టాలకెక్కనున్న జై హనుమాన్

తేజా సజ్జా హీరోగా ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన 'హనుమాన్' కి సీక్వెల్‌గా 'జై హనుమాన్' చిత్రాన్ని ప్రకటించారు దర్శకుడు ప్రశాంత్. ఇందులో ప్రధాన పాత్రలో కన్నడ స్టార్ నటుడు రిషబ్ శెట్టి పోషించనున్నారు. ఈ సినిమాను అనౌన్స్ చేసి చాలా కాలమే అయింది. దీనికి సంబంధించి రిషబ్ లుక్‌ను కూడా విడుదల చేశారు. కానీ ఇంకా కార్యరూపం దాల్చలేదు. అయితే రిషబ్ బిజీగా ఉండటం, డేట్స్ కుదరక ఈ సినిమా ఇంకా సెట్స్ మీదకి వెళ్లలేదని టాక్. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రం పట్టాలెక్కేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. వచ్చే ఏడాది జనవరి నుంచి రిషబ్ వరుసగా ఐదారు నెలలు ప్రశాంత్ వర్మకి కాల్షీట్స్ ఇచ్చినట్లు చిత్ర బృందం నుంచి సమాచారం అందింది. ఈ చిత్రం కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు ఇది శుభవార్తే అవుతుంది. అయితే ఈ సినిమా డిలే అవ్వడానికి దర్శకుడు ప్రశాంత్ వర్మ, ÷-రెమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత నిరంజన్ రెడ్డితో ఉన్న విభేదాలు, ఆర్థిక లావాదేవీలు కూడా ఓ కారణమని తెలుస్తుంది. అయితే దర్శకనిర్మాతలు ఇద్దరు ఆ రచ్చను ఫిల్మ్‌ఛాంబర్‌లో పెట్టారు. వారే ఇష్యూకి సొల్యూషన్ ఇస్తారని దర్శకుడు ఇటీవల ఓ లేఖ ద్వారా తెలిపారు.





# మహారాణి నయన అడుగు పెట్టింది

నందమూరి బాలకృష్ణ హీరోగా గోపీచంద్ మలినేని ఓ చిత్రం తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. 'ఎన్‌బీకే 111' వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో కథానాయికగా లేడీ సూపర్ స్టార్ నయనతారను ఎంపిక చేశారు. మంగళవారం నయన్ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు చెబుతూ ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఈ సినిమాలో నయనతార మహారాణి పాత్రలో కనిపించనున్నట్లు నిర్మాణ సంస్థ తెలిపింది. నయనతారకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ 'సముద్రమంత ప్రశాంతతను, తుపాను అంత బీభత్సాన్ని తనలో మోసే రాణి మా సామ్రాజ్యంలోకి అడుగుపెట్టనుంది' అంటూ వీడియో పంచుకున్నారు త్వరలోనే ఈ చిత్రం నుంచి మరిన్ని అప్‌డేట్స్ వస్తాయని వెల్లడించింది. నవంబర్ 26న ఈ సినిమా పూజా కార్యక్రమాలతో ప్రారంభం కానున్నట్లు తెలిపింది.




# త్వరలోనే ఉస్తాద్ భగత్ సింగ్ పూర్తి

**దర్శకుడు హరీష్ శంకర్ కీలక ప్రకటన**

గబ్బర్‌సింగ్ తర్వాత పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ , హరీశ్ శంకర్ కాంబోలో వస్తున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్' కొన్ని సన్నివేశాలు మినహా ఈ చిత్రం షూటింగ్ దాదాపుగా పూర్తయింది. మరో పక్క పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సాంగ్‌లో వింటేజ్ లుక్‌ను రివీల్ చేశారు. మళ్లీ ఇప్పటిదాకా సినిమా గురించి ఎలాంటి అప్‌డేట్ లేదు. అయితే సినిమా నుంచి ఫస్ట్ సాంగ్ త్వరలోనే రిలీజ్ చేస్తామంటూ ఇటీవల టీమ్ చిన్న హింట్ ఇచ్చిన సంగతి తెలిసిందే! తాజాగా దర్శకుడు హరీష్ శంకర్ అధికారికంగా వెల్లడించారు. అల్లరి నరేష్
హీరోగా నటించిన '12ఎ రైల్వే కాలనీ' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు హరీష్ శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా అప్‌డేట్ గురించి అడగ్గా... 'చిన్న కరెక్షన్...


ఉస్తాద్ గురించి చిన్న న్యూస్ ఉండదు. పెద్ద న్యూస్ ఉంటుంది. డిసెంబరులో ఫస్ట్ సాంగ్ వస్తుంది. త్వరలోనే డేట్ చెబుతాం. డిసెంబర్ 31కి మీకు జోష్ వస్తుందందని చెప్పగా ఫ్యాన్స్ ఫుల్ జోష్ ఫీలయ్యారు. పవన్‌కల్యాణ్ సరసన రాశీఖన్నా, శ్రీలీల నాయికలుగా నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇటీవల రాశీఖన్నా కూడా చిత్రీకరణ పూర్తి చేసుకుంది. అలాగే పవన్‌కు

# రాజశేఖర్ సరసన మరోమారు రమ్యకృష్ణ





యాంగ్రీ మ్యాన్ రాజశేఖర్ ఈమధ్య జోరు పెంచిన విషయం తెల్సిందే. హీరోగానే కాకుండా సపోర్టింగ్ రోల్స్ లో కూడా చేయడం మొదలుపెట్టారు. ఇప్పటికే ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్ సినిమాతో ఎంట్రీ ఇచ్చిన రాజశేఖర్ కు అదేమీ ఆశించిన ఫలితాన్ని అందించలేదు. ఇక ప్రస్తుతం బైకర్ సినిమాలో మంచి పాత్ర చేస్తున్నాడు. ఒకపక్క సపోర్టింగ్ రోల్స్ లో నటిస్తూనే ఇంకోపక్క హీరోగా కూడా రాబోతున్నాడు. తాజా సమాచారం ప్రకారం తమిళ్ లో సూపర్ హిట్ అయిన లబ్బరు పందు సినిమాను రీమేక్ చేస్తున్నట్లు తెలుస్తోంది. హరీష్ కళ్యాణ్, దినేష్, శ్వాసిక, సంజన కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమా గతేడాది రిలీజ్ అయ్యి భారీ విజయాన్ని అందుకుంది. ఇక ఇదే సినిమా ఓటీటీలో తెలుగు వెర్షన్ లో కూడా రిలీజ్ అయ్యి ఇక్కడ కూడా మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఆ సినిమానే రాజశేఖర్ రీమేక్ చేస్తున్నాడు. ఇందులో దినేష్ పాత్రలో రాజశేఖర్ నటిస్తుండగా.. హరీష్ కళ్యాణ్ పాత్రలో విశ్వదేవ్ రాచకొండ నటిస్తున్నాడు. ఇక హీరోయిన్ గా రాజశేఖర్ కుమార్తె శివాని నటిస్తుంది. సినిమా మొత్తానికి హైలైట్ అంటే.. శ్వాసిక పాత్రనే అని చెప్పాలి. క్రికెట్ అంటే పిచ్చి ఉన్న భర్తను.. ఆ పిచ్చి మాన్పించి, అందరి మూడ్ను గౌరవంగా నిలబడాలని, ప్రేమించి పెళ్లి చేసుకొని బయటకు వచ్చాకా.. తన కుటుంబానికి అల్లుడును గొప్పగా చూపించాలని ఆరాటపడే పాత్రలో ఆమె ఎంతో అద్భుతంగా నటించింది. ఆ పాత్ర ఎవరు చేస్తారు అనే డైలమా నేటితో తీరిపోయింది. రాజశేఖర్ భార్యగా శివగామి రమ్యకృష్ణను అనుకుంటున్నట్లు తెలుస్తోంది. ఆ పాత్రకు ఆమె పర్ఫెక్ట్ అని చెప్పొచ్చు. అంతేకాకుండా రాజశేఖర్– రమ్యకృష్ణ జోడీకి సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. అల్లరి ప్రియుడు లాంటి హిట్ తరువాత వీరిద్దరి కాంబోలో దీర్ఘ సుమంగళీ భవ, బలరామ కృష్ణులు సినిమాలు వచ్చాయి. 1998 తరువాత ఈ జంట మళ్లీ కలిసి కనిపించలేదు. దాదాపు 27 ఏళ్ళ తరువాత మరోసారి ఈ జంట ఈ రీమేక్ తో కలవనున్నారు. అప్పటి కెమిస్ట్రీ ఇప్పుడు కూడా వర్క్ అవుతూ అవుతుందని అంటున్నారు. మరి ఇందులో ఎంత నిజముంది అనేది తెలియాల్సి ఉంది.




# జక్కన్న వ్యాఖ్యలపై వానరసేన మండిపాటు

ఇటీవల హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగిన 'వారణాసి' సినిమా టైటిల్స్ గ్లింప్స్ వేడుకలో జక్కన్న చేసిన వ్యాఖ్యలు తమ మనోభావాలను దెబ్బతీశాయని రాష్ట్రీయ వానరసేన ఎస్ఎస్ రాజమౌళిపై సరూర్ నగర్ పోలీసుకు ఫిర్యాదు ఫిర్యాదు చేశారు. ఆయన వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని, రాజమౌళి పై కేసు నమోదు చేయాలని వినతి పత్రం అందజేశారు. భవిష్యత్తులో ఎవరూ హిందూ దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేయకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్రీయ వానరసేన సంఘం సభ్యులు పోలీసులను కోరారు. రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగిన కార్యక్రమంలో సాంకేతిక సమస్య తలెత్తింది. రాజమౌళి బాధతో పాటు అసహనానికి గురయ్యారు. స్టేజి మీద ఆయన మాట్లాడుతూ.. 'నాకు దేవుడి మీద నమ్మకం లేదు. నా తండ్రి విజయేంద్రప్రసాద్ నాతో మాట్లాడుతూ.. 'టెన్షన్ పడకు. అంతా హనుమ చూసుకుంటాడు. వెనకుండి నడిపిస్తాడు' అన్నారు. కానీ, సాంకేతిక లోపం కారణంగా ఈవెంట్ ఆగినపుడు ఇలాగేనా నడిపించేది అని కోపం వచ్చింది. నా భార్య రమాకు హనుమాన్ అంటే చాలా ఇష్టం. కానీ, ఎందుకిలా అయిందని నాకు కోపం వచ్చింది' అని అన్నారు. ఇదిలా ఉండగా మరో చిక్కులో ఇరుక్కున్నారు రాజమౌళి. హనుమంతుడిపై చేసిన వ్యాఖ్యలు వివాదం కొనసాగుతుండగా 'వారణాసి' టైటిల్ పై ఫిల్మ్‌చాంబర్‌లో మరో నిర్మాత ఫిర్యాదు చేశారు. ఈ


# 'హిట్ 3' దొంగ సొంత టీమ్‌లో లేడు..



ఐబొమ్మ రవి హ్యాకింగ్ స్కెచ్! 'హిట్ 3' సినిమా థియేటర్లలోకి రావడానికి 18 గంటల ముందే, ఆ సినిమా 'ఒరిజినల్ ఫిల్మ్ క్వాలిటీ'తో ఐబొమ్మలో ప్రత్యక్షమైంది. 'ఐబొమ్మ' రవి అరెస్ట్ తర్వాత, అతని పైరసీ సామ్రాజ్యం గురించి ఒక్కొక్కటిగా షాకింగ్ విషయాలు బయటకు వస్తున్నాయి. ఇండస్ట్రీకి వందల కోట్లు నష్టం కలిగించాడని పోలీసులు చెబుతున్నా, అసలు ఇతను ఈ పైరసీని ఎలా నడిపించాడనేది పెద్ద మిస్టరీ. అయితే, నాని 'హిట్ 3' సినిమా విషయంలో జరిగిన ఒక సంఘటన, రవి టెక్నిక్ ఎంత డేంజరస్‌గా ఉందో బయటపెట్టింది. 'హిట్ 3' సినిమా థియేటర్లలోకి రావడానికి కొన్ని గంటల ముందే, ఆ సినిమా 'ఒరిజినల్ ఫిల్మ్ క్వాలిటీ'తో ఐబొమ్మలో ప్రత్యక్షమైంది. ఇది చూసి ఇండస్ట్రీ మొత్తం, ముఖ్యంగా నాని ప్రొడక్షన్ హౌస్ షాక్ అయింది. సినిమా ఇంకా థియేటర్లకే రాలేదు, ఓటీటీకి అసలే ఇవ్వలేదు.. మరి ఇంత క్లియర్ ప్రింట్, అదీ ఒరిజినల్ క్వాలిటీతో ఎలా బయటకు వెళ్లింది? అనే ప్రశ్న ఇండస్ట్రీలో అప్పట్లో బాగా వైరల్ అయ్యింది– చెట్టు పేరు ఆరంభం వరకే! సహజంగా ఇలా జరిగినప్పుడు, అందరి వేళ్లూ ప్రొడక్షన్ టీమ్ వైపే చూపిస్తాయి.

# ప్రకృతి అందాల నడుమ అందాల నేహా

'చిరుత' సినిమాతో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన నేహా శర్మ తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు దక్కించుకుంటుందని అంతా భావించారు. చిరుత' సినిమాతో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన నేహా శర్మ తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు దక్కించుకుంటుందని అంతా భావించారు. చిరుత సినిమా హిట్ కావడంతో బ్యాక్ టు బ్యాక్ పెద్ద హీరోల సినిమా ఆఫర్లు వస్తాయి అనుకున్నారు. కానీ నేహా శర్మ తప్పుడు అడుగుల కారణంగా కెరీర్ మొత్తం తలకిందులు అయిందనే వారు చాలామంది ఉన్నారు. చిరుత వంటి మంచి హిట్ మూవీ తర్వాత కాస్త గ్యాప్ తీసుకుని సినిమాలను ఎంపిక చేసుకుంటే తప్పకుండా పెద్ద సినిమా ఆఫర్లు వచ్చేవి. చిన్న సినిమాలకు ఓకే చెప్పడం, పెద్దగా ప్రాధాన్యత లేని సినిమాల్లో నటించడం వల్ల ఈ అమ్మడికి ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదు. టాలీవుడ్‌లోనే కాకుండా ఈమె ఇతర భాషల్లోనూ నటించింది. కానీ లక్ ఈమెకు కలిసి రాలేదు. కానీ అందంతో పాటు, ప్రతిభ ఉన్న కారణంగా ఇండస్ట్రీలో ఇప్పటికీ కొనసాగుతోంది. %ూశ్రీంశీ =ఝుం% - చెట్టు పేరు ఆరంభం వరకే! నేహా శర్మ అందాల ఆరబోత.. నేహా శర్మ ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపుగా 17 ఏళ్లు పూర్తి అవుతుంది. ఇండస్ట్రీలో అడుగు పెట్టి ఇన్నాళ్లు అవుతున్నా కూడా పాతికేళ్ల పడుచు అందం అన్నట్లుగా కనిపిస్తూ కవ్విస్తూ ఉంది.



Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.